




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

గురువారం 22 జనవరి 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


# ఇంట్రస్ట్.. ఇన్వెస్ట్

- తెలంగాణలో పెట్టుబడులకు దిగ్గజ కంపెనీల ఆసక్తి
- దావోస్‌లో పలు సంస్థలతో సీఎం రేవంత్ బృందం భేటీలు
- రూ.12,500 కోట్ల పెట్టుబడికి రష్మి గ్రూప్ ఎంవోయూ
- 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు
- క్లీన్ ఎనర్జీలో 'స్కాక్టర్ ప్రొడక్ట్స్' రూ.6 వేల కోట్ల పెట్టుబడులు
- ప్రపంచంలోనే తొలి 'బ్యూటీ టెక్ జీసీసీ'ని ఏర్పాటు చేయనున్న లోరియల్



హైదరాబాద్

డక్టైల్ ఐరన్ (డీఐ) పైపుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్, తెలంగాణలో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. రూ.12,500 కోట్ల పెట్టుబడికి సంబంధించి అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 12 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) 2026'సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్'ప్రతినిధి బృందం రష్మి గ్రూప్‌తో భేటీ అయ్యింది. తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అవసరమైన బొగ్గు సరఫరా లింకేజీ సహా ఇతర సహకారం అందిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. చర్చల అనంతరం ఎంవోయూ కుదిరింది. గ్రీన్ మాన్యుఫాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యంపై కూడా రష్మి గ్రూప్ చర్చించింది. ఈ భేటీలో సంస్థ ప్రమోటర్ సజ్జన్‌కుమార్ పట్వారి, డైరెక్టర్ సంజీబ్‌కుమార్ పట్వారి పాల్గొన్నారు. కాగా డబ్ల్యూఈఎఫ్ సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి నేతృత్వంలోని బృందం బుధవారం - మిగతా 2లో



## మీడియా ముందు పోలీసులేం మాట్లాడాలో నిర్ణయించండి

- ఆ మేరకు నియమావళి రూపొందించండి
- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచన
- ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత మూడు నెలల్లోపు ఈ మేరకు నిబంధనావళిని తయారుచేయాలి
- కొత్త మాన్యువల్‌ను ఆ తర్వాత రెండు వారాల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయండి

3



## రాజ్యసభకు నితిన్ నబీన్?

- ఆయన్ను బిహార్ నుంచి రాజ్యసభకు పంపే అవకాశం
- ఏప్రిల్‌లో ఖాళీ కానున్న స్థానం నుంచి ఎంపిక చేసే చాన్స్
- ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నితిన్ నబీన్ ఇన్నాళ్లూ బిహార్‌లో రోడ్డు రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు.
- ప్రస్తుతం బిహార్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నబీన్‌ను ఏప్రిల్‌లోనే రాజ్యసభకు ఎంపిక చేస్తారని ప్రచారం

# పీఎంఓ దృష్టికి పర్యావరణ అనుమతులు




- ప్రాజెక్టుల పనుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోం
- నెల రోజుల్లోగా కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణకు డిజైన్లు
- సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో మంత్రి ఉత్తమ్ ఆదేశం
- నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలే..

హైదరాబాద్

సాగు నీటి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు సాధించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేయాలని మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యావరణ అనుమతులు లేకుండా చేపట్టిన భారీ ప్రాజెక్టులపై చేసిన వ్యయం నిరర్థకంగా మారితే ఆర్థిక వ్యవస్థకు నష్టం కలుగుతుందనే కారణంతో, తర్వాతి దశలో పర్యావరణ అనుమతులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు ఇటీవల సడలింపులు ఇచ్చిందని గుర్తు చేశారు. అయినా, రాష్ట్రంలోని ప్రాజెక్టులకు అనుమతుల జారీ విషయంలో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సీఎంతో చర్చించాక ప్రధాన మంత్రి కార్యాలయం దృష్టికి సైతం తీసుకెళ్తామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల పనులపై

## కాగ్ ఆడిట్‌కూ అనుమతి లేదు!

- కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆడిట్ అవసరం లేదన్న నాటి ప్రభుత్వ ప్రధాన అధికారి?
- ధరణి లావాదేవీలపై జరగని ఆడిట్



## రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ దర్యాప్తు

- బొగ్గు గని 'సైట్ విజిట్'కు స్వీయ ధ్రువీకరణపత్రం సరిపోతుంది
- సింగరేణి యాజమాన్యమే ఇవ్వాలన్న నిబంధనతో అవినీతికి బాటలు వేశారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ఢిల్లీ

రాష్ట్ర ప్రభుత్వం కోరితే సింగరేణిపై సీబీఐ దర్యాప్తు జరిపించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఒక్క నైనీ బ్లాక్ వ్యవహారంలోనే కాకుండా సింగరేణిలో జరుగుతున్న అక్రమాలన్నింటిపైనా చర్చ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. సంస్థ, కార్మికుల భవిష్యత్తు పరిరక్షణకు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ - మిగతా 2లో

## ఏఐ అద్దాలతో రంగంలోకి పోలీసులు



3

## 91.74కు చేరిన రూపాయి



- ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది.
- రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది.
- ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది.
- పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి.

3

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

అధికారులు సమన్వయము తో పని చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా/ అక్షర రేఖ) జనవరి21: జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్** ఈ నెల 26 న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని... అందుకు సంబందించిన ఏర్పాట్లు ఘనంగా చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల నిర్వహణ మీద అన్ని శాఖల అధికారులతో... అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి రిజ్వాన్ బాషా షేక్ బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేసారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.... భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని.... వేడుకలు జరిగే ధర్మకంచ లోని మినిస్టేడియం లో ఆర్ అండ్ బి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలన్నారు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సంబందించిన వివరాలను ప్రసంగం రూపంలో రూపొందించాలన్నారు దేశభక్తి పాటల మీద... ఆకట్టుకునే విధంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు వేడుకలకు హాజరయ్యే అతిధులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు,స్నాక్స్ అందించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు జిల్లాలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని తెలిపారు అనంతరం.... ఈ నెల 28 వ తేదీ నుండి 31 వరకు ములుగు జిల్లా లో జరిగే మేడారం జాతర కి సంబందించిన పోస్టర్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్, డీసీపీ, ఆవిష్కరించారు ఆ తరవాత రోడ్ భద్రత, డ్రగ్స్ నిరోధకం మీద సమీక్ష సమావేశం జరగిన సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.....మాదక ద్రవ్యాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పైన అధికారులతో, ప్రజాప్రతినిధులతో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు, యువత కి అవగాహన కల్పించాలన్నారు నిరంతరం తనిఖీ లు చేస్తు... మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు మాదకద్రవ్యాల నిరోధకం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం సంబంధిత అధికారులకు తెలియజేస్తే రివార్డు అందిస్తామన్నారు రోడ్ భద్రత



నియమాలు, ప్రమాదలను అరికట్టడం అంశం మీద కలెక్టర్ మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే... నియమాలను, జాగ్రత్తలను అందరూ పాటించాలాన్నారు ఇందులో హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించడం, వేగ పరిమితి పాటించడం, మద్యం సేవించి నడపకపోవడం, ఫోన్ వాడకుండా ఉండటం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం వంటి వాటిని... డ్రైవర్లు, ప్రయాణీకులు, పాదచారులందరి బాధ్యత అని.... దీని ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు 1033 ఎమర్జెన్సీ, ప్రమాద హెచ్చరిక బోర్డు లు పెట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ చేయాలనీ, ఎన్ హెచ్ మీద లైటింగ్ ఇంకా ఇంప్రూవ్ అవ్వాలన్నారు ఈ కార్యక్రమం లో ఆర్డీవో గోపి రాం, జడ్పీ సీఈఓ మాధురి షా, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు పక్కన బావులకు రక్షణ గోడలు కరువు

అధికారులు తక్షణమే స్పందించాలి





**తరిగోప్పుల(అక్షర రేఖ)జనవరి:21** మండలంలోని పోతారం నుండి సొలిపూర్ మీదగా మండలానికి వెళ్లే మార్గంలో పోతారం, సోలిపూర్ మధ్యన 2 బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డు వేసిన కాంట్రాక్టర్ రోడ్డు పక్కన ఉన్న బావులకు రక్షణ గోడలు నిర్మించే పనులను పూర్తిగా విస్మరించారు. ఏ మాత్రం ఏమరుపాటుగా వాహనదారులు ప్రయాణించిన ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉన్నది. కొంత మంది రైతులు బావులు ఉన్నాయని తెలియడానికి బావుల చుట్టు మట్టిని అడ్డుగా ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి బావుల చుట్టు రక్షణ గోడలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని స్తానిక ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



**జగిత్యాల, జనవరి21, అక్షర రేఖ టౌన్ రిపోర్టర్** జగిత్యాల పట్టణంలో అరేవ్ అలెవ్ కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య విద్యార్థులచే పట్టణ పోలీసులు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యార్థుల చేత ట్రాఫిక్ అవగాహన గురించి వాహన దారులకు తెలియజేశారు.హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించిన వారికి ప్రశంస పూర్వకంగా అలాగే ధరించని వారికి హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలి అని తెలియజేస్తూ గులాబీ పుష్పాలను అందజేశారుఈ సందర్భంగా పట్టణ ఎస్సై సుప్రియ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించాలని అన్నారు.విద్యార్థుల చేత ఈ కార్యక్రమం నిర్వహించడం వలన వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలుగుతుందని అన్నారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కూడా వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించేలా చేయాలని అన్నారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యార్థులను ప్రశంసించారు.

## రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు



**జగిత్యాల, జనవరి21, అక్షర రేఖ టౌన్ రిపోర్టర్** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 8 మంది స్కౌట్స్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడే రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌కు ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణంగా నిలిచింది అని పాఠశాల డైరెక్టర్ హరిచరన్ రావు అన్నారు ఈ రాష్ట్రస్థాయి పరేడ్‌కు సంబంధించిన శిక్షణ మరియు రిహార్సల్స్ 21-01-2026 జనవరి 21 నుండి 2026 జనవరి25 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగనున్నాయి.ఈ శిక్షణ అనంతరం 2026 జనవరి26 నాడు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ గారి సమక్షంలో జరిగే ప్రధాన పరేడ్‌లో ఎంపికైన స్కౌట్స్ తమ అద్భుతమైన ప్రదర్శనను అందించనున్నారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థులు పాఠశాల ప్రతిష్టను రాష్ట్రస్థాయిలో మరింతగా చాటనున్నారు అని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మరియు జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు పరేడ్ ఎంపికైన విద్యార్థులనుహృదయపూర్వకంగా అభినందించారు. అదే విధంగా నవంబర్ 22 నుంచి 29 వరకు లక్నో లో జరిగిన 19వ జాతీయ స్థాయి జంబోరిలో 6 స్కౌట్స్ 2 గైడ్స్ పాల్గొన్నారు అని అన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని పాఠశాలకూ, సమాజానికీ గౌరవాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమనికి సహకరించిన తల్లిదండ్రులకూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ కొలగని మధు సుధన్, జాయింట్ సెక్రటరీ జమున జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ కమిషనర్ నాగరాజు, కబ్ కమిషనర్ వినోద్ గౌడ్, ట్రెజరర్ నర్సయ్య, పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతీ మహిళ, ఆడపిల్లల౦ ఉజ్వల ముగా.





ఉజ్వల... భవిత మీది భరోసా మాది

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా / అక్షర రేఖ) జనవరి 21:** జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్ /హిళలు, పిల్లలకు... వారి హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం ఉజ్వల భవిత మీది భరోసా మాది అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని.... మొట్టమొదటి సారిగా... పాలకుర్తి మండలం గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో " ఉజ్వల" అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ముఖ్య అతిదులు గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళలు, పిల్లల హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం ని...ప్రతి బుధవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో... మహిళా, శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పోలీస్ శాఖ, విద్యాశాఖ, వైద్య శాఖ ,గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖల భాగస్వామ్యంతో (కన్వెర్జెన్స్) ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ఉజ్వల కార్యక్రమం ద్వారా ఐదు శాఖల సమన్వయంతో కృషి చేయన్నుట్లు తెలిపారు సమస్యలని తెలుసుకొని డిపార్ట్మెంట్స్ వారు కోఆర్డినేషన్ చేసుకుంటూ సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు పోలీస్, ఆరోగ్య, విద్యాశాఖ,ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు.. వీరితో పాటు.. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, పంచాయతీ సెక్రటరీ, ఆశా ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్స్ ఇలా అందరిని భాగస్వామ్యం చేసి.... ఉజ్వల టీం అనే పేరు తో..... శారీరక, మానసిక, గృహ హింస, విద్య పరంగా ఇలా ప్రతీ అంశం లో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని సాల్వ్ చేసేందుకు తీసుకోవాలిసిన చర్యలను చేపడ దతారన్నారు ఆడపిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని.... పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంల సమన్వయంతో హెమోగ్లోబిన్ ( హెచ్ బి ) పరీక్షలు నిర్వహించి, రక్తహీనత ఉన్న మహిళలు, బాలికలకు అవసరమైన పోషకాహార కిట్లు అందించాలని సూచించారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ....సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు ఎదురైతే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. చివర గా... జిల్లా కలెక్టర్, డీసీపీ విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలియజేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వర్ధన్నపేట డివిజన్ ,స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ వెంకన్న, వైద్యాధికారులు, జిల్లా సంక్షేమ అధికారి, . కోదండరాములు గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డి హెచ్ ఈ డబ్ల్యూ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ దేవుని గారి రాము



**జిన్నారం మండలం జనవరి 21 (అక్షర రేఖ ప్రతినిధి శ్రీనివాస్)** జిన్నారం మున్సిపాలిటీ టౌన్ కు చెందిన బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ దేవుని గారి రాము బిజెపి పార్టీ నుండి జిన్నారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పాల సాయిరాం రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు మాణిక్ యాదవ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ మంద రమేష్ శ్రీధర్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ తోటనర్సింగరావు నవీన్ రెడ్డి మల్లేష్ బ్రహ్మేందర్ గౌడ్ మహేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ గోపిగౌడ్ కంది నర్సింగరావు నిఖిల్ గౌడ్ అనిల్ రొయ్యపల్లి యాదయ్య నాని ప్రసాద్ నర్సింలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర ఉత్సవానికి బి ఆర్ ఎస్ ఇంచార్జ మానిక్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం



**జిన్నారం మండలం జనవరి 21 (అక్షర రేఖ ప్రతినిధి శ్రీనివాస్)** జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో ఈ నెల 29వ తేదీన అత్యంత భక్తిశ్రద్ధలతో జరగబోయే శ్రీ మల్లన్న జాతర ఉత్సవానికి జిన్నారం ఇన్‌ఛార్జ్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి నిగ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఘనంగా ఆహ్వానించారు బి ఆర్ ఎస్ ఇంచార్జ్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ మాకు ఆహ్వానం తెలిపినందుకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మన సంప్రదాయాలు జాతర ఉత్సవాలు గ్రామస్తులంతా కలిసి భక్తిశ్రద్ధలతో దైవభక్తితో ఎంతో ఘనంగా జరుపుకునే ఉత్సవమని ఆయన అన్నారు ప్రతి ఒక్కరికి మల్లన్న దేవుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని కుల మత భేదాలు లేకుండా అందరూ సంతోషంగా జరుపుకునే ఉత్సవమని ఆయన తెలిపారు ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్టు ఆయన తెలిపారు మల్లన్న దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని ఎల్లప్పుడూ అందరు సుఖశాంతులతో వెలుగొందాలని మండల వ్యాప్తంగా ప్రజలంతా విచ్చేసి భగవంతుని దీవెనలు తీసుకోవాలని ఆయన కోరడం జరిగింది

# జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు

గంటలేశ్వర స్వామి ఆలయం నుండి కలశాలు ప్రారంభం

అమ్మవారి నిజరూప దర్శనం

దర్శించుకోనున్న వేలాది భక్తులు

శక్తి పీఠాన్ని మీడియా ప్రపంచవ్యాప్తంగా తీసుకువెళ్లాలి

**జోగులాంబ గద్వాల జనవరి 21(అక్షర రేఖ) :** జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ లో వెలసిన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో ఈనెల 19 నుంచి 23 తేదీ వరకు జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి సేవాసమితి సభ్యులు కోరారు. టూరిజం అతిథి గృహంలో బుధవారం విలేకరుల సమావేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చివరి రోజు 23వ తేదీన వసంత పంచమి పూజా కార్యక్రమాలు జరిగే సందర్భంగా అమ్మవారి నిజరూప దర్శనాన్ని తిలకించి ఆశీర్వాదం పొందాలని భక్తులకు సూచించారు.జోగులాంబ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జోగులాంబ సేవాసమితి అధ్యక్షులు బండి శ్రీనివాస్ తెలిపారు.గత 18 ఏళ్ల క్రితం అమ్మవారి భక్తుడు బోరింగ్ శ్రీను మొదట ఐదు కలశాలతో వసంత పంచమి రోజున తన ఇంటి నుండి ఊరేగింపుగా జోగులాంబ అమ్మవారికి అభిషేక కార్యక్రమం నిర్వహించినట్లు గుర్తు ఆనాటి నుండి నేటి వరకు వసంత పంచమి జోగులాంబ వార్షిక బ్రహ్మోత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.అలంపూర్ పట్టణమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు, దూర ప్రాంతం ప్రజలు జోగులాంబ జాతరలో పాల్గొంటున్నట్లు తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు అమ్మవారి రూపంలో అలంకరించుకొని ఊరేగింపులో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 8 గంటలకు గంటలేశ్వర ఆలయం నుండి గ్రామ దేవతల వేషధారణలో, శివ స్వాములు కలశ కుండలతో భక్తులు భాజా భజంత్రీలతో




జోగులాంబ అమ్మవారి పల్లకి వాహన సేవలో హరిత టూరిజం మీదుగా ఊరేగింపుగా గాంధీ చౌక్ బజార్ పోలీస్ స్టేషన్ మీదుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ సముదాయం నుండి జోగులాంబ అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు అని తెలిపారు. హరిత టూరిజం మీదుగా దారి పొడుగునా కోలాటాల కళాకారులతో కలిసి గాంధీ చౌక్ నుండి మహిళలు కలశాలు తలపై ధరించి ఊరేగింపుగా అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. కార్యక్రమం అనంతరం తుంగభద్ర బ్రిడ్జి సమీపంలోని శ్రీ అష్టభుజి గంటాలేశ్వర ఆలయం దగ్గర అన్న ప్రసాదం మధ్యాహ్నం 12 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.శ్రీ జోగులాంబ దేవి అమ్మవారికి, బాల బ్రహ్మేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా భక్తులకు చేరే విధంగా చూడాలని మీడియా మిత్రులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జోగులాంబ సేవ సమితి అధ్యక్షులు బండి శ్రీనివాస్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, ధర్మకర్త నరసింహారెడ్డి, శివానంద స్వామి,బోరింగ్ శీను సతీమణి మాధవి, జోగులాంబ సేవా సమితి సభ్యులు పోలీస్ చిన్నయ్య,సుంకన్న,సంజీవ నాయుడు, బుజ్జి యాదవ్, రమేష్ గుప్తా, ప్రశాంత్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ లో వ్యవసాయ ఎగుమతి అవకాశాలపై రైతులకు అవగాహన సదస్సు



**కామారెడ్డి అక్షర రేఖప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 21** ఈ రోజున కామారెడ్డి జిల్లా మాచారెడ్డిమండలం లోని చుక్కాపూర్ రైతువేదిక యందు అగ్రి ఇన్నోవేషన్ స్పోక్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలాస, వారి ఆధ్వర్యంలో వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (ఏపిఈడిఏ) వారితో కలిసి " వ్యవసాయ ఎగుమతులు మరియు ఎగుమతి అవకాశాలపై రైతులు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థల " కోసం రైతు అవగాహన, ఎగుమతుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో ఏపిఈడిఏ కామారెడ్డి నుండి బిసినెస్ డెవలప్మెంట్ వచ్చి వ్యవసాయా ఎగుమతులు మరియు ఎగుమతుల అవకాశాలపై అవగహనా కల్పించారు. అదేవిధంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు అయిన వరిలో, మామిడిలో వచ్చే పురుగుల గురించి, తెగుళ్ల గురుంచి, వరిలో వచ్చే జింక్ దాతు లోపలక్షణాలు నివారణ తెలిపారు, నేరుగా విత్తు వరికి, నాటు వేసుకొని సాగు చేస్తున్న వరికి తేడాలు, కలుపు నివారణ వివరించారు అదే విధంగా మామిడి ప్రధాన యాజమాన్య పద్ధతుల గురుంచి వివిరించారు.అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ మండల అధికారి ప్రభాకర్, ఏ. ఇ.రైతు ఉత్పత్తి దారుల సంఘ అధ్యక్షులు , గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచు , మాజీ సర్పంచు , అభ్యుదయ రైతులు సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమముని విజయవంతం చేసారు.

# పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణము మరియు మహిళా సంఘాల కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్

జానకి కృష్ణ లీల స్వామి

**అక్షర రేఖ జనవరి 21( చేర్యాల మండల ప్రతినిధి)** చేర్యాల: చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో స్థానిక సర్పంచ్ జానకి కృష్ణ లీలా స్వామి గార్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల చుట్టూ ప్రహరి గోడ నిర్మాణనికి మరియు మహిళా సంఘాల కమ్యూనిటీ భవనం నిర్మాణనికి భూమి పూజ చేయడం జరిగింది. సర్పంచ్ జానకి కృష్ణ లీలా గారు మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలోని మౌలిక వసతులకు మరియు మహిళా సంఘాల అభ్యున్నతికి నా శాయ శక్తుల కృషి చేస్తానని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అయినా గ్రామం కోసం ముందుండి నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు, మరియు మహిళ సంఘాల అధ్యక్షురాలు అరెళ్ల పద్మ, బందీగా రేణుక సి ఏ జడల మేఘమాల, పోలోజు భాగ్యలక్ష్మి,పదిర



లాస్య మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జడల బాలనర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరోళ్ల లింగం, కొడారి చిన్న పోషయ్య, మోకు మల్లారెడ్డి దయ్యాలా



రాజు, జీకూరు రాజు,మ్యాక అశోక్,మరియు బి అర్ ఎస్ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్రేయపురం బ్రదర్స్ మూవీ ప్రారంభం.. ఆసక్తి రేకెత్తిస్తున్న కాన్సెప్ట్ పోస్టర్



ఒక్కప్పటిలా లేవు రోజులు.. ట్రెండ్ మారింది. అందుకు తగ్గట్టుగా ఆడియన్స్ ఆలోచనలు, టేస్ట్ కూడా మారిపోయాయి. కాబట్టి ప్రేక్షకులు కనెక్ట్ అయ్యే కొత్త కొత్త కథలతోనే మేకర్స్ సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. అలాంటి ఓ వైవిధ్యభరితమైన స్టోరీ తీసుకొని, ఇప్పటితరం ఆడియన్స్ కోరుకునే అన్ని అంశాలతో ఆత్రేయపురం బ్రదర్స్ అనే సినిమా రూపొందిస్తున్నారు డైరెక్టర్ రాజేష్ జగన్నాథం. రా2రా సినిమాస్, ది ఫెర్వేంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఋఖ సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్, ప్రవీణ్ గద్దె, రాజేష్ గద్దె, రాకేష్ గద్దె నిర్మాతలుగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రాజీవ్ కనకాల, గవిరెడ్డి, సన్నీ పత్సా, రఘు బాబు, గీత్ సాయిని, నేహా పఠాన్, సిద్దార్థ్ గొల్లపూడి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ ఈ సినిమా పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ వశిష్ట, డైరెక్టర్ అనుదీప్, డైరెక్టర్ ఆదిత్య హాసన్, డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి వశిష్ట క్లాప్ కొట్టగా.. విజయ్ కనకమేడల కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రవీణ్ కాండ్రేగుల, ఆదిత్య హాసన్ స్క్రిప్ట్ అందించారు. మరో డైరెక్టర్ అనుదీప్ మొదటి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా వదిలిన కాన్సెప్ట్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఏ స్వీట్ రైవల్రీ అనే ట్యాగ్ లైన్ తో ఇద్దరు వ్యక్తులు బల పరీక్ష చేసుకుంటున్నట్లుగా ఈ పోస్టర్ డిజైన్ చేశారు. ఇది చూస్తూనే ఈ సినిమా కథలో వైవిద్యం ఉంటుందని, గత సినిమాల్లో కెల్లా ఈ సినిమా భిన్నంగా ఉండబోతుందని అర్థమవుతోంది. ఈ మూవీకి డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ రమీజ్ నవనీత్, మ్యూజిక్ డైరెక్టర్ సంతు ఓంకార్, ఎడిటర్ అనిల్ పసల, సౌంగ్ సింక్ సినిమా. అతిత్వరలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు. నటీనటులు: రాజీవ్ కనకాల, గవిరెడ్డి, సన్నీ పత్సా, రఘు బాబు, గీత్ సాయిని, నేహా పఠాన్, సిద్దార్థ్ గొల్లపూడి తదితరులు రైటర్, దర్శకత్వం: రాజేష్ జగన్నాథం బ్యానర్స్: సినిమాస్, ది ఫెర్వేంట్ ఇండీ ప్రొడక్షన్స్ నిర్మాతలు: ఋఖ సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్, ప్రవీణ్ గద్దె, రాజేష్ గద్దె, రాకేష్ గద్దె సంగీతం: సంతు ఓంకార్ ఎడిటర్: అనిల్ పసల పీఆర్వో: సాయి సతీష్

## చిన్న బావికి కంచెను ఏర్పాటు చేయాలి



**జోగులాంబ గద్వాల, జనవరి 21 (అక్షర రేఖ) :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలో ఉన్న చిన్న బావికి కంచెను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి జికే.ఈదన్న అధికారులను కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ నడిబొడ్డున ఉన్న పురాతన చిన్న బావికి చుట్టూ ఇనుప కంచను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు చిన్న బావిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ నడిబొడ్డున ఉన్న పురాతన బావి ఆధునీకరణకు నోచుకోక సితలావస్థకు చేరిందన్నారు. ప్రధాన దారి పక్కన చిన్న బావి ఉండడంతో గతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. భూమికి సమాంతరంగా ఉండటంలో వాహనాలకు సడన్ బ్రేక్ వేసిన అనుకోకుండా ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే చిన్న బావికి ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి అలీ అక్బర్, నాయకులు రహీం భాష, రవికుమార్, స్థానిక యువకులు మహేష్, మనోజ్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రెండవ రోజు శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం

**జగిత్యాల, జనవరి21, అక్షర రేఖ టౌన్ రిపోర్టర్** జగిత్యాల జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ చే శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం,బుధవారం రోజున 2 వ రోజుకు చేరింది ఆచార్యులు భాస్కర శర్మ శివ మహా పురాణంలోని, శ్రీ భక్త మార్కండేయుని జననం, మార్కండేయుడు మహాశివుని వరం వల్ల చిరంజీవిగా ఎలా అయ్యాడో నైమిశారణ్యంలోని గోమతి తీరం వైశిష్టతను చక్కగా వివరించారు ఎలాంటి విపత్కర పరిస్థితిలో కూడా సత్యం విడవకూడదని అసత్యం పలకకూడదని చక్కని ఉపమానాలతో గురూజీ వివరిస్తుంటే శ్రోతలు నిస్చేస్టులై వింటున్నారు ఈ కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్న ప్రసాదం అందించారు ఈ అన్న ప్రసాద సేవలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్,బట్టు రాజేందర్ ఆధ్వర్యంలో 45 మంది సత్యసాయి సేవా సమితి సభ్యులు సేవలందించారు ఈ



కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుంటి జగదీశ్వర్, కార్యక్రమ నిర్వాహకులు నరేందుల అమర్,ఊటూరి భాస్కర్, ఊటూరి లక్ష్మీనరసింహారావు, ఊటూరి వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఊటూరి శ్రీనివాస్, ఊటూరి ప్రసాద్, ఊ టూరి మహేష్, ఊ టూరి నాగభూషణం, ఊటూరి హరీష్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

**జోగులాంబ గద్వాల, జనవరి 21 (అక్షర రేఖ) :** హైదరాబాద్ నగరంలో జరిగే ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏమేలమ్మ, నర్మదా కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ పట్టణంలో సంఘం జెండాను బుధవారం జిల్లా అధ్యక్షులు ఎమేలమ్మ ఎగురవేశారు. అలంపూర్ పట్టణంలో రాత్రి 7 గంటలకు సంతోషి నగర్ లో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఐద్వా 14వ జాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెలమ్మ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.నర్మద మాట్లాడుతూ మహిళా సమస్యలను పరిష్కరించడం కోసం మహిళా సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నట్లు గుర్తు చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, గ్రామాల్లో బెల్ట్



షాపులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు ఎమేలమ్మ మాట్లాడుతూ ఈ నెల 25న హైదరాబాదులో ఐద్వా 14వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, మహాసభలకు మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవమ్మ, నాయకులు కాంతమ్మ, మదనమ్మ, లక్ష్మి, పార్వతమ్మ, ఎసమ్మ, బుజ్జమ్మ, మరియమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణము మరియు మహిళా సంఘాల కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్





జానకి కృష్ణ లీల స్వామి

**అక్షర రేఖ జనవరి 21( చేర్యాల మండల ప్రతినిధి)** చేర్యాల: చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో స్థానిక సర్పంచ్ జానకి కృష్ణ లీలా స్వామి గార్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల చుట్టూ ప్రహరి గోడ నిర్మాణనికి మరియు మహిళా సంఘాల కమ్యూనిటీ భవనం నిర్మాణనికి భూమి పూజ చేయడం జరిగింది. సర్పంచ్ జానకి కృష్ణ లీలా గారు మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలోని మౌలిక వసతులకు మరియు మహిళా సంఘాల అభ్యున్నతికి నా శాయ శక్తుల కృషి చేస్తానని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అయినా గ్రామం కోసం ముందుండి నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు, మరియు గ్రామ కార్యదర్శి లోకేష్ రెడ్డి ఐకేపీ ఏపీఎం ఆంజనేయులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్. మరియు ఉపాధ్యాయులు మరియు మహిళ సంఘాల అధ్యక్షురాలు అరెళ్ల పద్మ, బందీగా రేణుక సి ఏ జడల మేఘమాల, పోలోజు భాగ్యలక్ష్మి,పదిర లాస్య మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జడల బాలనర్సింలు,‌ పార్టీ సీనియర్ నాయకులు ఈరోళ్ల లింగం, కొడారి చిన్న పోషయ్య, మోకు మల్లారెడ్డి దయ్యాలా రాజు, జీకూరు రాజు, మ్యాక అశోక్,మరియు బి అర్ ఎస్ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోడౌన్ లోని సన్న బియ్యాన్ని పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 21** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తనిఖీ చేశారు.గోడౌన్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను,నిల్వలను తనిఖీ చేశారు..ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరిశీలించారు..ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు,బియ్యం నిల్వల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు..



## ఎండోమెంట్ నుంచి నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి. 21** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల చుక్కాపూర్ లో ఈ నాడు లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం లో ఎండోమెంట్ ద్వారా నూతన కార్య వర్గం ఏర్పాటు చేశారు

## శ్రీ శక్తి భవనానికి వాటర్ కూలర్ వితరణ

మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్



**గుమ్మడిదల మండలం జనవరి 21 (అక్షర రేఖ ప్రతినిధి శ్రీనివాస్)**మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుమ్మడిదల శ్రీ శక్తి భవనంలో మహిళల సౌకర్యార్థం వాటర్ కూలర్ ఏర్పాటు చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి శ్రీ శక్తి భవనానికి వచ్చే మహిళలకు ఉపయోగపడే విధంగా ఈ వాటర్ కూలర్‌ను అందజేశారు. తన తల్లి చెన్నంశెట్టి నాగలక్ష్మి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ప్రాంతానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**గుమ్మడిదల మండలం జనవరి 21( అక్షర రేఖ ప్రతినిధి శ్రీనివాస్)** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మార్కండేయ మహర్షి ధర్మనిష్ఠ, త్యాగస్వరూపం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని, సామాజిక ఐక్యతకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యకల యాదగిరి సభ్యులు, వెంకటేష్, బాల్ శెట్టి, వీరేష్, తాటి వెంకటేష్, రవీందర్, వీరేష్, చంద్రశేఖర్, మహేష్, సతీష్, రాము, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నితిన్ నభిన్ గారు నేడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జండా ఆవిష్కరించిన కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు.





**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 21** సామాన్య కార్యకర్త బీజేపీ జాతీయ అధ్యక్ష స్థానం నియామంచడం మోడీజీ గొప్పా తనం అదే కార్య కర్త ప్రధాన మంత్రి కావచ్చు అని నిరూపించాడు అదే మోడీజీ గొప్పతనం సామాన్య కార్యకర్త బీజేపీ జాతీయ అధ్యక్ష స్థానం నియామంచడం మోడీజీ గొప్పా తనం అదే కార్య కర్త ప్రధాన మంత్రి కావచ్చు అని నిరూపించాడు అదే మోడీజీ గొప్పతనం

## అంగరంగ వైభవముగా శ్రీ మార్కండేయ జయంతి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం...



**పాల్వంచ- జనవరి 21 అక్షర రేఖ న్యూస్** :కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో మరియు ఫరీద్ పేట్ గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు పార్వతి పరమేశ్వర్ ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. భక్తులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయినారు. కళ్యాణ మహోత్సవంలో మార్కండేయ జయంతి వేడుకలలో భాగంగా ఆలయంలో సుప్రభాత సేవ, నిత్య పూజ, గణపతి పూజ,స్వస్తి పుణ్యవ వచనము, అఖండ దీపారాధన, రక్షక బంధనం, బుత్విక వరణం, అగ్ని ప్రతిష్ట, రుద్రహోమం, రుద్రాభిషేకం, విశేష పూజ, తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమము పద్మశాలి సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మార్కండేయునికి భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కోల బాలా గౌడ్, వార్డు సభ్యులు ఫరీద్ పేట్ పద్మశాలి సంఘ అధ్యక్షులు ఇంజాపూరి నరహరి, కైరం కొండ శ్రీనివాస్, పద్మశాలి సంఘ సభ్యులు మహిళలు పిల్లలు మరియు పాల్వంచ గ్రామ పద్మశాలి సంఘ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత ప్రజాప్రతినిధుల అవమానం ఆగ్రహ ప్రజాస్వామికం బహిరంగ క్షమాపణ తప్పనిసరి

**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం జనవరి 21 2026** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నంది వనపర్తి పూర్వ విద్యార్థుల వజ్ర ఉత్సవ సమానయ్య కార్యకర్తలపై ఎమ్మార్పీఎస్ తీవ్ర ఆగ్ర హం నంది వనపర్తి దళిత సర్పంచి రాయి కంటి విజయకుమార్ మరియు దళిత మాజీ ఎంపీటీసీ కొంగర యాదగిరి ని అవమానించిన పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ అగ్రకుల సమానవ్య కార్యకర్తలు బహిరంగ క్షమాపణ చెప్పాలి కాళ్ల జంగయ్య డిమాండ్ ఈనెల 18వ తేదీన నంది వనపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచి అయిన రాయి కంటి విజయకుమార్ ను మోకాళ్లపై కూర్చుండబెట్టడం అలాగే అదే పాఠశాలలో బహుకరించిన దళిత మాజీ ఎంపీటీసీ కొంగర యాదగిరిని పొడియంపై ముసుకు వేయడం అత్యంత హేనీయమైన దుర్మార్గమైన కులవ్యక్షతో కూడిన అవమానకరమైన చర్యలు మేం తీవ్రంగా ఖండిస్తున్నాం దళిత వ్యతిరేక చర్యలకు నిరసనగా ఈరోజు నంది వనపర్తి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రావు విగ్రహాల ముందు నిరసన కార్యక్రమాన్ని ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షుడు మూలి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య. ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధ్యక్షుడు మూలి మహేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాల ఆనంద్ మాదిగ. ఐదో వార్డ్ మెంబర్ యంజాల విజేత చంద్రకాంత్ గార్లు. మాట్లాడుతూ దళిత ప్రజాప్రతినిధులను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఇది రాజ్యాంగ స్ఫూర్తిగా తోట్లు పొడిచిన చర్య అని తీవ్రంగా హెచ్చరించారు. శనివారం లోపు సంబంధిత వజ్రాయి ఉత్సవం అగ్రకుల సమానైయ్య కార్యకర్తలు బహిరంగ క్షమాపణ చెప్పాలి ముక్త ఖండంతో డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే రేపటినుండి శనివారం వరకు గ్రామంలో నిరసన ర్యాలీలు ధర్నాలు నిర్వహిస్తాం అని స్పష్టం చేశారు అవసరమైతే పోలీస్ శాఖను ఎస్సీ ఎస్టీ కమిషన్ను ఆశ్రమిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఈ వజ్రాయి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సదా వెంకటరెడ్డి ఎవరు ఆయనకు ఏ అధికారం ఉందని ప్రశ్నించారు అంటే ఎన్ని సంవత్సరాలకు జరుపుతారో కూడా తెలియని సమనీయ కర్తలు వజ్రా ఉత్సవం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గ్రామంలో అన్ని వర్గాలకు కలుపుకోకుండా గ్రామ ప్రజలకు తెలియకుండానే హైదరాబాదులో ఉన్న అగ్రవర్ణ వ్యక్తులను తీసుకొచ్చి కార్యక్రమం నిర్వహించడం వెనక కుట్ర ఉందని ఆరోపించారు. వజ్ర ఉత్సవ సమానయ్య కమిటీలో కేవలం ముగ్గురికి మాత్రమే చోటు ఇవ్వడం ఆ ముగ్గురు అగ్రవర్ణాలకు చెందిన వారే కావడం వెనుక ఉద్దేశం ఏమిటి అని ప్రశ్నించారు. ఇక గ్రామ చరిత్ర విషయానికొస్తే నంది వనపర్తి గ్రామం నడి బొడ్డున ఉన్న పురాతనమైన చారిత్రకమైన గంభీరమైన ఓంకారేశ్వరి నాలయాన్ని నిర్వీర్యం చేసి దాని ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చడం వెనుక గల కారణాలు అనుమానాస్పందంగా ఉన్నాయని తెలిపారు ఇటీవల వెలసిన జ్ఞాన సరస్వతి టెంపుల్ కు వేల గజాల స్థలం లభించడం వందల ఎకరాల ఆస్తులు కలిగిన ఓంకారేశ్వర టెంపుల్ ను నిర్లక్ష్యం చేయడం వెనక వ్యక్తిగత స్వార్థాలు ఆర్థిక లాభాలు రాజకీయ ప్రోత్సాహాలు ఉన్నాయని అనుమానాలను వ్యక్తం చేశారు. ఆధ్యాత్మికత పేరుతో గ్రామ యువతను విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తూ సంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరిట వారి విలువైన చదువుకునే రోజును వృధా చేస్తూ వారి భవిష్యత్తును నాశనం చేస్తున్న చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం. హనుమాన్ ఆలయం పక్కన ఉన్న గ్రామ బొడ్రాయి దేవతను తొలగించి గ్రామపంచాయతీ దగ్గర పున ప్రతిష్ట చేయడం వెనక ఎవరి హస్తముందో స్వచ్ఛమైన విచారణ జరపాలని



డిమాండ్ చేశారు. ఇవన్నీ అంశాలపై గ్రామ ప్రజలు యువత ఆలోచన చేయాలి అగ్రవర్ణ దురాహంకారాన్ని వారి బౌ బలాన్ని ఈకపై సహించబోమని గ్రామ ఉనికిని చరిత్రను సమానత్వాన్ని కాపాడేందుకు అన్ని వర్గాలను కలుపుకొని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు ఈ నెల 25వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు నంది వనపర్తి ప్రభుత్వ ఉన్నంత పాఠశాల ఆవరణలో అన్ని వర్గాల ప్రజలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పూర్వ విద్యార్థుల వజ్రాయ ఉత్సవాన్ని ఎలా సమానత్వంతో గౌరవపదంగా నిర్వహించాలని పై తీర్మానం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి సీనియర్ నాయకులు టైలర్ జంగయ్య పంది రాములు, ముత్యాల వెంకటరమణ ఎంజాల యాదయ్య ఎంజాల వెంకటేష్ మూవీ నరసింహ టైలర్ యంజాల అంజయ్య 3 జంగయ్య మేస్త్రి పంది సుధాకర్ మూడో వార్డు మెంబర్ మొహమ్మద్ హాజీ ఐదో వార్డ్ మాజీ మెంబర్ గడ్డం దయాకర్ ఎంఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు కందికంటి జగన్ మాదిగ ముత్యాల సతీష్ పంది వంశీ కాళ్ల గోవర్ధన్ మూలి రాజు కొంగర బిక్షపతి మౌలి రాకేష్ ముత్యాల సాయికిరణ్ మూవీ ఆనంద్ మూలి ప్రకాష్ మాలమానాడు నాయకులు తెలుగమల్ల ప్రవీణ్ కుమార్ మరాఠి నరసింహ పేరు మల్ల విక్రమ్ బీసీ నాయకులు ఇంజమల్ల దాసు తదితరులు పాల్గొన్నారు

## ఎండోమెంట్ నుంచి నూతన కార్యవర్గం ఎన్నిక





TELANGANA ENDOWMENTS DEPARTMENT
TEMPLE ARCHAKA & EMPLOYEES ASSOCIATION
NIZAMABAD & KAMAREDDY DISTRICTS
Regd.No. 47/2021

President : S. Anjaneyulu, Cell : 94417 68784
Convenor : K. Raghunath, Cell : 99129 77341
General Secretary : V. Narsimha Chary, Cell : 98669 67138

Associate President : K. Santhosh Kumar
Hon'ble Presidents : B. Ganesh Maharaj, B. Praveen Sharma
Vice Presidents : K. Venu, Makarandh Shakhai
Hon'ble Advisor : Suhas Shakhai, K. Ramagiri Sharma
Legal Advisor : Sri Raj Kumar Subedher, Advocate
Treasurers : T. Kishore, Ch. Laxman
Joint Secretaries : Mahesh Patak, V. Chandra Shekhar, S. Hari Krishna, K. Santosh Kumar Goud
Organizing Secretaries : Raj Kiran, Jayaraj Joshi, A. Haritha Rani, N. Neelesh Sharma, K. Kalpana, B. Parandhama Chary, R. Srinivas Sharma, Mahesh Kulakarni
Executive Members : V. Nagaraj Chary, K. Manikya Sharma, K. Siddagiri Sharma, N. Rajeshwar Sharma, K. Poshetty, K. Somaiah, G. Ramesh, K. Gopi, K. Samrath, P. Thanesh, J. Nagaraju, B. Laxmi Narayana, D. Narsimlu, N. Nagalaxmi

Ref: Date:

శ్రీయుత గౌ॥ సహాయ కమీషనర్, దేవాదాయ - ధర్మాదాయ శాఖ, నిజామాబాద్ జిల్లా గారికి.,

విషయం - దేవాదాయ ధర్మాదాయ శాఖ-నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా అర్చక ఉద్యోగుల సంఘము యొక్క నూతన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొన్నందున తెలియ పరుచుట గురించిఅభ్యర్థన..

పై విషయమును పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా! దేవాదాయ శాఖ నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా అర్చక ఉద్యోగుల సంఘము యొక్క నూతన కార్యవర్గము శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానము, కంఠేశ్వర్, నిజామాబాద్ నగరము యందు తేది. 09-01-2026 శుక్రవారము రోజున కార్యవర్గమును ఏకగ్రీవముగా ఈ క్రింది విధముగా ఎన్నుకోవడము జరిగినది.

President : S. Anjaneyulu
General Secretary : V. Narsimha Chary
Convenor : K. Raghunath
Associate President : K. Santhosh Kumar
Hon'ble Presidents : B. Ganesh Maharaj, B. Praveen Sharma
Vice Presidents : K. Venu, Makarandh Shakhai
Hon'ble Advisor : Suhas Shakhai, K. Ramagiri Sharma
Legal Advisor : Sri Raj Kumar Subedher, Advocate
Treasurers : T. Kishore, Ch. Laxman
Joint Secretaries : Mahesh Patak, V. Chandra Shekhar, S. Hari Krishna, K. Santosh Kumar Goud
Organizing Secretaries : Raj Kiran, Jayaraj Joshi, A. Haritha Rani, N. Neelesh Sharma, K. Kalpana, B. Parandhama Chary, R. Srinivas Sharma, Mahesh Kulakarni

మిగతా... 2వ పేజీలో...

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి. 21** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల చుక్కాపూర్ లో ఈ నాడు లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం లో ఎండోమెంట్ ద్వారా నూతన కార్య వర్గం ఏర్పాటు చేశారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయశాఖ నిజామాబాద్ గారి పర్యవేక్షణలో శనిగరం కమలాకర్ రెడ్డి అభివృద్ధి కమిటీ చైర్మన్ గారి ఆధ్వర్యంలో 9 హుండీలను సుమారు మూడు నెలలకు గాను విప్పగా =o452820/- వచ్చినట్లు ఆలయ ఈవో ప్రభు రాంచంద్రం తెలిపారు ఇందులో నోట్లు =o 400990/- నాణెములు =o51830/- వచ్చినట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఈవో ప్రభు రామచంద్రం ఆలయ అర్చకులు జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ డైరెక్టర్లు లక్ష్మీరాజం దేవయ్య శంకర్ గౌడ్ అంజయ్య మరియు చుక్కాపూర్ గ్రామ మహిళలు భక్తులు పాల్గొన్నారు చుక్కాపూర్ గ్రామ సర్పంచ్ శివోల్ల ఆంజనేయులు ఉపసర్పంచ్ పొడెండ్ల బాబు లక్ష్మీ రావులపల్లి సర్పంచ్ అంకం హరిత పాల్గొన్నారు నోట్లు =o 400990/- మాత్రమే పైన రాసినది తప్పుగా పడినది

## జాబితాపూర్ లో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు.



**జగిత్యాల జనవరి. 21 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి సేవ సంఘం జోగా గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి పద్మశాలీలు మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. స్వామివారిని అందంగా అలంకరించారు. భక్తుల కోలాహలం మంగళ వాయిద్యాల నడుమ కార్యక్రమం అత్యధికంగా ఉత్సాహంతో సాగింది. ఈ సందర్భంగా జోగంగాధర్ మాట్లాడుతూ చిరంజీవిగా ప్రసిద్ధిగాంచిన మార్కండేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. పద్మశాలీల ఆరాధ్య దైవమైన మార్కండేయని అడుగుజాడల్లో నడవాలని కుల బాంధవులంతా ఐక్యమత్యంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేశారు పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలతో భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. కార్యక్రమంలో చిప్ప గంగాధర్, అంకం రోషన్, పద్మశాలి సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠాలో ఇద్దరి అరెస్ట్..

దుకాణాల షట్టర్లు లిఫ్ట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న ముఠాలో ఇద్దరు మైనర్లను పోలీసులు అరెస్ట్‌చేశారు. ఈ మేరకు ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు.




**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 21** జిల్లాలో షట్టర్లు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా సభ్యుల్లో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన ఇద్దరు కూడా మైనర్లు కావడం గమనార్హం. ముఠా అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ రాజేశ్ చంద్ర వెల్లడించారు. నాలుగు షట్టర్లు ధ్వంసం చేసి.. కామారెడ్డి పట్టణంలో ఈనెల 8న నాలుగు షట్టర్లు పగులగొట్టి చోరీలకు పాల్పడటంతో పాటు రెండు బైక్‌లు చోరీకి గురైన ఘటనపై జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈనెల 13న మరోసారి కామారెడ్డికి వచ్చినట్టుగా గుర్తించిన పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిఘా వేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను పట్టుకున్నారు. వారిని విచారించగా నలుగురు ముఠా సభ్యులుగా ఏర్పడి రాత్రి పూట, తెల్లవారుజామున ఎవనిజూ లేని సమయంలో మెయిన్ రోడ్లపై తాళం వేసి ఉన్న దుకాణాలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నట్టుగా తేలింది.

## రెండేళ్లలో కామారెడ్డిలో తట్టెడు మట్టి కూడా తీయలేదు

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 21**: మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రెండేళ్లలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు కామారెడ్డిలో గంపెడు మట్టి కూడా తీయలేదని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీలో సలహాదారుగా కొనసాగుతున్న షబ్బీర్ అలీ ,ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి రెండేళ్ల కాలంలో కామారెడ్డిలో తట్టెడు మట్టి కూడా తీయలేదని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ శివారులో బుధవారం బృందావన్ గార్డెన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలతో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. హామీల అమలులో విఫలం.. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేసీఆర్ వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఝూటా హామీలిచ్చారని, ఓట్లు వేయించుకుని గద్దమీద కూర్చున్నారని విమర్శించారు. సీఎం స్థాయిలో ఉండి తెలంగాణ తెచ్చిన గులాబీ జెండా గద్దె కూల్చాలని చెబుతున్నారని, ఒక సీఎం మాట్లాడే మాటనేనా




అని ప్రశ్నించారు. దమ్ముంటే జెండా గద్దెపై చేయి వేసి చూడాలని, తర్వాత ఏం జరుగుతుందో చూపిస్తామని సవాల్ చేశారు. పదేళ్లలో తాము ఇదేవిధంగా ఆలోచిస్తే సీఎం ఎక్కడ ఉండేవాడని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వినాయక చవితి రోజు వరదలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, సీఎం వస్తే రూ. కోట్లు ఇచ్చి ఆదుకుంటారని ఆశించామన్నారు. నాలుగు నెలలైనా ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఇక్కడి ప్రజలపై సీఎంకు ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు. 15 రోజులలో మీటింగ్ పెడతా అని పత్తా లేకుండా పోయారని విమర్శించారు.

## గోడౌన్ లను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 21** యాద్రాద్రి భువనగిరి జిల్లా భువనగిరి లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లను పరిశీలించారు.. గోడౌన్ లో నిల్వ చేసిన మొక్కజోన్నలను పరిశీలించి,వాటి నాణ్యతను,నిల్వలను పరిశీలించారు..స్టాక్



రిజిష్టర్ ను తనిఖీ చేసి,దానికి అనుగుణంగా మొక్కజొన్న స్టాక్ వివరాలను పరిశీలించారు...విధుల పట్ల నిర్లక్ష్య చేస్తే సహించేది లేదని హెచ్చరించారు..

## ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలి..

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 21** యాదాద్రి భువనగిరి జిల్లా,యాదగిరిగుట్ట మండలం,దాతర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గోడౌన్ నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తనిఖీ చేశారు..పనుల పురోగతిని సమీక్షించి,సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు..అన్ని నిర్మాణ కార్యకలాపాలలో అధిక నాణ్యత గల పదార్థాలను ఉపయోగించాల్సిన అవసరాన్ని చెప్పారు. .ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా గోడౌన్ నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలన్నారు..ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు...

## పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి...

రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి -21** పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రెయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 5 మునిసిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 55 మంది ఆర్ఓ లు, 55 మంది ఏఆర్ఓ లు, 291 మంది పీవో లు, 948 ఓపిఓ లను సిద్ధం చేశామన్నారు . 26 మంది జోనల్ అధికారులు, 10 ఎఫ్ఎస్టి, 10 ఎస్ఎస్టి టీములు ఏర్పాటుచేశామన్నారు. 580 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు, 25 సెన్సిటివ్, 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేసి, అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. 5 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, నర్సింహా, రామచందర్ రావు, గురులింగం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**పటాన్చెరు జనవరి 21 (అక్షర రేఖ ప్రతినిధి శ్రీనివాస్)** పటాన్ చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలన అభివృద్ధికి మెచ్చి గడ్డపోతారం గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ బైండ్ల లక్ష్మయ్య మరియు కిష్టాయిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు బైండ్ల యాదగిరి, వారి సతీమణి పార్టీలో చేరడం జరిగిశీది..ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి వార్డు సభ్యుడు కొడకంచి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ జనబాయి ,మాజీ సర్పంచ్ ఎంపీ.అశోక్ ,మాజి వార్డు మెంబర్ సంధ్యగారి ఇంద్రసేన ,గడ్డపోతారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్కుల అర్జున్ కొడకంచి అర్జున్ ,రుపెరావ్ సాయివర్మ గీడికంటి సందీప్,బాలుగారి రాములు,మంతగారి ఉపేంధర్,కృష్ణ మోహన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
విద్యాసంస్థలు పిల్లల భద్రతకు
అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి
సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్
లేని బస్సులను అనుమతించవద్దు
రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ
అధికారులు చేపడుతున్న చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి – 21** విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, జాతీయ రోడ్డు భద్రతా మాసం2026లో భాగంగా, రవాణా శాఖ హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జి. సురేష్ రెడ్డి, రవాణాశాఖ కమిషనరేట్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్ధిఖీ లు కలెక్టర్ కు రోడ్డు భద్రతా కార్యక్రమాలపై వివరాలు కలెక్టర్ కు సమర్పించారు. ఇటీవల పెనుబల్లిలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా రీఇన్‌స్పెక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం 764 విద్యాసంస్థల బస్సుల రీఇన్‌స్పెక్షన్ చేపట్టామని, సత్తుపల్లి యూనిట్ కార్యాలయం పరిధిలో 153 బస్సులకు గాను 146 బస్సుల రీఇన్‌స్పెక్షన్ పూర్తి చేశామని, వైరా యూనిట్ కార్యాలయం పరిధిలో 135 బస్సుల్లో 133 బస్సుల తనిఖీలు పూర్తి కాగా, ఒక బస్సు మరమ్మతుల కారణంగా పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఖమ్మం పరిధిలో 484 బస్సుల్లో 320 బస్సుల రీఇన్‌స్పెక్షన్ పూర్తయినట్లు, మిగిలిన 120 బస్సుల పరిశీలనను త్వరలో పూర్తిచేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొన్ని బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోవడం, ఇంజిన్ సమస్యలు, వాహన వినియోగంలో లేనివిగా గుర్తించడంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది, విద్యాసంస్థల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కొనసాగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల జరిగిన పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక రీఇన్‌స్పెక్షన్ చేపట్టామని అన్నారు. లోపాలు గుర్తించిన వాహన యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, లోపాలు సరిచేసే వరకు బస్సులను అనుమతించమని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను కొనసాగిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, అధికారులు, తదితరులు వున్నారు.

## ఖమ్మంలో టిబిజెప కమిటీ సమావేశం



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 20** టిడబ్ల్యూజేఎఫ్ అనుసంధానంతో తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిబిజెఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో టిబిజెఏ ఖమ్మం జిల్లా నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ లు కలిసి, జిల్లా కోశాధికారిగా కే. శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్. రాకేష్, షేక్ సోందుమియా, సహాయ కార్యదర్శిగా సి.హెచ్. రాంబాబులను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీడియో జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు వెంకట్, షేక్ మీరా, అలీమ్, రామచందర్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్ లో జమ్మికుంట బాలికల పాఠశాలకు మొదటి రెండు స్థానాలు



**జమ్మికుంట, జనవరి 21, అక్షర రేఖ :** పదవ తరగతి విద్యార్థుల్లో సామాజిక శాస్త్రానికి సంబంధించిన విజ్ఞానాన్ని వెలికి తీయాలనే లక్ష్యంతో తెలంగాణ విద్యా శాఖ, తెలంగాణ సోషల్ ఫోరం సహకారంతో ప్రతి సంవత్సరం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సోషల్ టాలెంట్ టెస్ట్‌లను నిర్వహిస్తోంది. ఈ విద్యా సంవత్సరానికి గాను మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను బుధవారం జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ పోటీలో జమ్మికుంట బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులు మహాలక్ష్మి ప్రథమ స్థానం, మన్య శ్రీ ద్వితీయ స్థానాన్ని సాధించి పాఠశాల ఖ్యాతిని పెంచారు. విజేతలైన విద్యార్థినులకు జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సదానందం, చంద్రశేఖర్ లతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులను బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ఇతర ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## జమ్మికుంట మున్సిపల్ 7 వార్డు బరిలో పొనగంటి మధు

తన వాడ అభివృద్దే తన ధ్యేయం
నాయకుడిగా కాదు సేవకుడిగా వస్తున్న
నా వాడలోని నిరుపేద కుటుంబాల సమస్యలు ఏందో పూర్తి
అవగాహనా వున్నా బిడ్డగా వస్తున్న
ఒక్కసారి ఆదరించి ఆశీర్వదించండి జమ్మికుంట పట్టణంలోనే
7 వార్డు ఒక గొప్ప అభివృద్ధి కలిగిన వార్డుగా చేసి చూపిస్త
వార్డు అభివృద్ధి విషయంలో వెనుకకు తగ్గే ప్రసక్తే లేకుండా
ఎదురించి కోట్లాడే బిడ్డగా ప్రశ్నించే గొంతుక నై వార్డును
అభివృద్ధి చేస్తా
ఆశీర్వదిస్తారని మీ బిడ్డగా ప్రజా సమస్యలపైనా
అవగాహనున్న బిడ్డగా వస్తున్న పొనగంటి మధు



**జమ్మికుంట, జనవరి 21, అక్షర రేఖ :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని. వార్డు ప్రజలు ఆశీర్వదించి నాకు అండగా ఉండాలని పొనగంటి మధు కోరారు. తన వాడ అభివృద్దే తన ధ్యేయం అని నాయకుడిగా కాదు సేవకుడిగా వస్తున్ననాని. మన వాడలోని ప్రజాసమస్యలపైనా, మన వార్డు అభివృద్ధి విషయంలో పూర్తి అవగాహనా వున్నా బిడ్డగా వస్తున్ననాని నాకు అవకాశం కల్పిస్తే జమ్మికుంట పట్టణంలోనే ఆదర్శవంతమైన వార్డుగా చేసి చూపిస్త. మీ కళ్ళముందు నిత్యం ఉన్న బిడ్డగా కష్టాల్లో సుఖాల్లో పాలుపంచుకునే మీ ఇంటిలో ఒక కొడుకుగా ఇప్పటి వరకు ఉన్న.. ఇప్పుడు కూడా నిత్యం మన వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా పాలుపంచుకుంటానని. మన వార్డులో ఉన్న సమస్యలను శాశ్వత పరిష్కారం చేస్తానని తెలిపారు.

## జిల్లా సీనియర్ సిపిఎం నాయకులు పొన్నేకంటి పెద్ద సంగయ్య పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 21** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని ఎదులాపురం 31 వ వార్డు కి చెందిన సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పొన్నేకంటి పెద్ద సంగయ్య ఈ రోజు ఉదయం గుండెపోటు తో అకాల మరణం చెందారు. అట్టి విషయం స్థానిక నాయకుల ధ్వారా తెలుసుకొని వారి స్వగృహం ఎదులాపురం నందు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారి ఆత్మ కి శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబాన్ని ఓదార్చి



తన ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఈ సందర్భంగా వారితో పాటు సిపిఎం మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి,సురేంద్ర రెడ్డి, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం...

**కామారెడ్డి– జనవరి 21. అక్షర రేఖ ప్రతినిధి హాబిల్ రెడ్డి** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన శ్రీమతి చాకలి రుచిత భర్త నవీన్ కనబడుటలేదని ఆమె తమ్ముడు చాకలి నితిన్, తండ్రి సాయిలు వయస్సు 23 సంవత్సరాలు, కులం: చాకాలి, వృత్తి: డ్రైవర్, నివాసం రాజపేట గ్రామం, హవేలిఘనపూర్ మండలం, మెదక్ జిల్లా, మొబైల్ నెం. 6305351405,తన ఫిర్యాదులో, అతను తన అక్క అయిన శ్రీమతి చాకలి రుచిత, భర్త నవీన్, వయస్సు 27 సంవత్సరాల వివాహం, ఫరీద్‌పేట గ్రామానికి చెందిన రాచకొండ అలియాస్ చాకలి నవీన్ తండ్రి మల్లయ్యతో 7 సంవత్సరాల క్రితం జరిపించామని పేర్కొన్నారు. ప్రస్తుతం వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, వారిలో పెద్ద కుమార్తె సమీక్ష వయస్సు 6 సంవత్సరాలు మరియు చిన్న కుమార్తె అద్విక వయస్సు 5 సంవత్సరాలు అని తెలిపారు. తన బావ నవీన్ జీవనోపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి వస్తుంటాడని చెప్పారు. ఇటీవల, 2 నెలల క్రితం నవీన్ ఇంటికి వచ్చి తిరిగి గల్ఫ్ దేశానికి వెళ్ళిపోయాడని, తన బావ దుబాయ్ దేశానికి వెళ్ళినప్పటికీ, తన అక్క రుచిత తన అత్తమామల ఇంట్లో ఉంటూ పిల్లలను చూసుకుంటోందని చెప్పారు. 17.01.2026న సుమారు 11:00 గంటలకు, తన అక్క రుచిత, తన అత్త అయిన నాగవ్వ, వయస్సు 52 సంవత్సరాల వారికి చెప్పి, అమావాస్య (మాఘ అమావాస్య) సందర్భంగా సంతాయిపేట గ్రామంలో జరిగే పండుగకు వెళ్లాలని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయిందని, ఇప్పటివరకు తన ఇంటికి గానీ, మా ఇంటికి గానీ తిరిగి రాలేదని తెలిపారు. ఆమె ఇంటి నుండి వెళ్ళినప్పుడు, తన ఇద్దరు కుమార్తెలను కూడా తనతో పాటు తీసుకువెళ్ళిందని చెప్పారు. దానిపై ఫిర్యాదుదారుడు మరియు అతని కుటుంబ సభ్యులు తప్పిపోయిన వారి ఆచూకీ



కోసం వెతకడం ప్రారంభించారు. అయ్యాయి. తన అక్క పిల్లలతో పాటు ఇంటి నుండి వెళ్ళినప్పుడు, ఆమె లేత పసుపు రంగు చుడీదార్ మరియు తెలుపు రంగు చున్నీ ధరించిందని, ఇద్దరు కుమార్తెలలో ఒకరు లేత గులాబీ రంగు గౌను ధరించిందని, పెద్ద కుమార్తె ఎత్తు 3.5 అడుగులు మరియు చిన్న కుమార్తె ఎత్తు 3.2 అడుగులు అని తెలిపారు. మాచారెడ్డి పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినారు. సమాచారం తెలిసినవారు మాచారెడ్డి ఎస్ఐ తెలియజేయగలరు. ఫోన్: నెంబర్ 8712686151

## జిల్లా లోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలి నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 21** ఈరోజు ది 21-01-2026 న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలోని మున్సిపాలిటీ ఎన్నికల కొరకు తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవాదాయశాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ ని



ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జిగా పార్టీ అధిష్టానం నియమించారని,అదే విధంగా ఈరోజు జరిగిన టి పి సి సి జూమ్ మీటింగ్ లో టి పి సి సి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కొరకు ఇంచార్జి లను నియమించామని అట్టి కమిటీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కన్వీనర్ గా ఉంటారని తెలిపారని,జిల్లా లోని మున్సిపల్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నియజకవర్గ శాసనసభ సభ్యుల సహకారంతో వారి సూచన మేరకు సమావేశమై తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా అందరు కలిసి కట్టుగా ఉండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో విజయకేతనం ఎగురవేయాలని కోరారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు: వగలబోయిన యాదగిరి గౌడ్

**తరిగోప్పుల (అక్షర రేఖ) జనవరి:21** తరిగోప్పుల: జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అంకుషాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు



చిన్నముత్తి యాదగిరి, తరిగొప్పుల మండల బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య అధ్యక్షతన బుధవారం రోజున అంకుషాపూర్ గ్రామానికి చెందిన పోతర బోయిన ఎలేందర్ నీ తరిగొప్పుల మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇట్టి బాధ్యతలు అప్పజెప్పిన మండల కమిటీకి మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలుపడం జరిగినది, అదేవిధంగా రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని తనపై నమ్మకంతో ఇట్టి బాధ్యతను అప్పగించిన మండల పార్టీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా జనరల్ సెక్రెటరీ బృంగి శివకుమార్, తరిగొప్పుల మండల బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య, తరిగొప్పుల మండల జనరల్ సెక్రెటరీ పింగిలి ఇంద్రారెడ్డి, తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు కత్తుల సాయి రెడ్డి, తరిగొప్పుల మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ యాకూబ్, తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంతల వీరన్న,బట్టు మహేందర్ రెడ్డి, నాగపూరి భూపాల్, కొయ్యడ శ్రీనివాస్, జంజలా సంతోష్, పోతారుబోయిన రాజు , యూత్ కాంగ్రెస్ నాయకులు చిలివేరు మహేందర్ యాదవ్,శివరాత్రి మహేష్, ముక్కెర రంజిత్, పోతారుబోయిన సంపత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**జగిత్యాల :** :గత 18 ఏళ్లుగా వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం ల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఉద్యోగులు మంగళవారం జగిత్యాలలో వినతిపత్రం సమర్పించారు.చాలి చాలని జీతాలతో వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మా జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు.మంగళవారం జగిత్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ సెకండ్ ఏఎన్ఎంల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిమతో పలువురు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ తెలంగాణ మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరిధిలో గత 13 నెలల క్రితం ఎంపిహెచ్ఏ మహిళా ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసి ఉద్యోగాలను భర్తీచేసి 6 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లో సెకండ్ ఏ ఎన్ ఎం లను ఆదుకోవాలన్నారు. ఉద్యోగాల్లో ఉండి మరణించిన సెకండ్ ఏఎన్ఎంల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మధురిమ మంత్రిని కోరారు.ప్రజలకు ముఖ్యంగా గ్రామినా ప్రాంతాల్లో పనిచేస్తున్న సెకండ్ ఏ ఎన్ ఎం ల సమస్యలు పరిష్కరించాలని, అది కాంగ్రెస్ ప్రభుత్వనీ ద్వారానే అవుతుందనే నమ్మకం ఉందని చెబుతూ ప్రభుత్వం మాపై శ్రద్ధ వహించి కోర్కెలు తీర్చాలని మధురిమ కోరారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన వారిలో మధురిమతో పాటు రజిత భాయి, శారద, రజిత, సౌజన్య, యమున, సరోజ, శిరీష, శైలజ, జయప్రద, జ్యోతి, ఉజ్వల, శ్రవంతి, మహేశ్వరి, మధులత, ఎలిజబెత,మేరీ, సుమలత, చిలుకమ్మ తదితరులున్నారు.

## ముందే కాసిన మామిడి

**రంగారెడ్డి :** వేసవికాలం ప్రారంభం కాకముందే మామిడి పండ్లు బాటసింగారం ఫ్రూట్ మార్కెట్లోకి చేరుకుంటున్నాయి,ఫిబ్రవరి చివరివారం లేదా మార్చి మొదటి వారంలో కొద్దికొద్దిగా రావాల్సిన మామిడి పళ్ళు జనవరి చివరి వారంలోని మార్కెట్లోకి వచ్చాయి ముందటి సంవత్సరాల కంటే ఈసారి కొద్దిగా ముందుగా వచ్చాయని ఫ్రూట్ మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడు 50 నుంచి 60 క్వింటాళ్ల మామిడి మార్కెట్ కు వస్తుందని మార్చి తర్వాత భారీగా మామిడి పళ్ళు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఈరోజు ఉన్న మార్కెట్ ప్రకారం మామిడి కిలోకి 25 నుంచి 70 రూపాయలు పలుకుతుందని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ అయిన బాటసింగారంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు..

## కొనసాగుతున్న ఏసీబీ సోదాలు

**హైదరాబాద్ :** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలపై ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రాజేష్ మురళి మీడియాతో మాట్లాడారు. హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, అతని బంధువుల ఇండ్లపై తెలంగాణ వ్యాప్తంగా 8 చోట్లలో సోదాలు చేస్తున్నాం. వెంకటరెడ్డి డిసెంబర్ ఆరవ తారీకు ప్రైవేటు స్కూలు రెన్యువల్ కోసం 60000 లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కాడు. ఇప్పటివరకు ఎనిమిది కోట్ల 30 లక్షల రూపాయల వరకు అక్రమ ఆస్తులు గుర్తించామని అన్నారు. మంచిరేవు లలో ఆరు కోట్ల విల్లా, భువనగిరి మరియు సరూర్నగర్ ప్రాంతాలలో ప్లాట్లు గుర్తించాం. అతను ఏసిబికి చిక్కిన వెంటనే ఇంట్లో తనిఖీలు చేయగా 30 లక్షల రూపాయల నగలు దొరికింది..

# ఇంట్రెస్ట్.. ఇన్వెస్ట్

-మొదటిపేజీ తరువాయి

మరికొన్ని కీలక భేటీలు జరిపింది. వివిధ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి పలు ఒప్పందాలు కుదుర్చుకుంది. మరికొన్ని అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతూ కీలక ప్రకటనలు చేశాయి.

**రూ.6 వేల కోట్ల పెట్టుబడికి ఈఓఐ**

క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆసక్తి వ్యక్తీకరణ పత్రం (ఈఓఐ) సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బృందంతో జరిగిన భేటీలో ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ చైర్మన్ డా.న బాబిక్, సీఈఓ, డైరెక్టర్ అనిల్‌కుమార్ బావిశెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ, డైరెక్టర్ మొలుగు శ్రీపాల్‌రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు. 2047 నాటికి కాలుష్య రహిత తెలంగాణ సాధన లక్ష్యంతో తమ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్, భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడింది. ఇది గరిష్టంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణలో కొత్త విద్యుత్ ప్రాజెక్టు స్థాపనకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తోంది.

**'సర్గడ్'రూ.1,000 కోట్ల పెట్టుబడులు**

విమానయాన రంగంలో పేరొందిన అమెరికాకు చెందిన 'సర్గడ్'సంస్థ రాష్ట్రంలో మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్ నెలకొల్పనుంది. రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో దశల వారీగా రూ.1,000 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. సీఎం రేవంత్‌తో 'సర్గడ్'సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీనివాస్ తోట భేటీ సందర్భంగా జరిగిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో విమానాల నిర్వహణ, మరమ్మతులు, పునరుద్ధరణ (ఎమ్మార్వో) కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆసక్తిని సంస్థ ప్రతినిధులు వ్యక్తం చేశారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్తగా ఏర్పాటయ్యే విమానాశ్రయాల్లో ఏదో ఒకచోట ఎమ్మార్వో కేంద్రం ఏర్పాటు చేస్తే ప్రోత్సాహకాలు ఇస్తామని సీఎం ప్రకటించారు. 'సర్గడ్'పెట్టుబడితో రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు వస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

**హైదరాబాద్‌లో లోరియల్ బ్యూటీ టెక్ జీసీసీ**

ప్రపంచంలోనే తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు లోరియల్ సంస్థ ప్రకటించింది. అంతర్జాతీయంగా ఆవిష్కరణలు, టెక్నాలజీ, డేటా, సప్లై చైన్ కార్యకలాపాలకు కీలక కేంద్రంగా నిలిచే ఈ జీసీసీ నవంబర్‌లో ప్రారంభమవుతుంది. దీని ద్వారా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో రూపొందించే సాంకేతిక పరిష్కారాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న లోరియల్ యూనిట్లకు అందుతాయి. మెడ్‌టెక్, హెల్త్‌టెక్‌తో పాటు 'బ్యూటీ టెక్'వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ ముందుంటోందని శ్రీధర్‌బాబు అన్నారు. తమ జీసీసీ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా రేవంత్, శ్రీధర్‌బాబులను లోరియల్ ఆహ్వానించింది. కాగా రేవంత్‌రెడ్డి, లోరియల్ సీఈవో నికోలస్ హియోరోనిమస్ నడుమ జరిగిన భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ జీసీసీ ద్వారా 2030 నాటికి 2 వేల టెక్, ఏఐ, డేటా ఇంజనీరింగ్ ఉద్యోగాల కల్పన జరుగుతుంది.



**'బ్లైజ్'విస్తరణ**

హైదరాబాద్‌లోని తమ పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని విస్తరించేందుకు కాలిఫోర్నియాకు చెందిన 'బ్లైజ్'సంస్థ ఎంవోయూ కుదుర్చుకుంది. బ్లైజ్ కో ఫౌండర్, సీఈఓ దినకర్ మునగాల, ముఖ్యమంత్రి మధ్య జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ కంప్యూటింగ్‌కు తక్కువ శక్తి వినియోగించే ఏఐ హార్డ్‌వేర్, ఫుల్ స్టాక్ సాఫ్ట్‌వేర్‌ను ఈ సంస్థకు చెందిన డేటా సెంటర్ అభివృద్ధి చేస్తోంది.

**విస్తరణకు 'ఏబీ ఇన్‌బెవ్'పెట్టుబడి**

ప్రపంచ వ్యాప్తంగా 50కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అతిపెద్ద బీరు తయారీ సంస్థ 'ఏబీ ఇన్‌బెవ్ 'రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న తమ తయారీ యూనిట్ విస్తరణకు పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించింది. సీఎం రేవంత్‌రెడ్డితో సంస్థ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్, సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది.

**స్టేడియంల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత**

**సంస్థ చైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ**

సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం దవోస్‌లో టాటా గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్2047, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం, దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. హైదరాబాద్‌లోని ప్రధాన క్రీడా మైదానాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసే ఆలోచన ఉందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, 2036 ఒలింపిక్స్‌లో భారత్ పతకాలు సాధించేలా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. రాష్ట్రంలోని 65 ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చడంలో టాటా టెక్నాలజీస్‌తో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. కాగా స్పోర్ట్స్ స్టేడియాల అభివృద్ధిలో ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు చంద్రశేఖరన్ సంసిద్ధత వ్యక్తం చేశారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై ఆయన ఆసక్తి చూపారు. రాష్ట్రంలో హోటళ్లు, రిసార్టుల ఏర్పాటుపై కూడా చర్చలు జరిగాయి. మేడారం, వేములవాడ, భద్రాచలం వంటి ఆలయ ప్రాంతాల్లో హోటళ్ల ఏర్పాటుకు టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. శ్రీశైలం రహదారి వెంబడి అంతర్జాతీయ స్థాయి రిసార్ట్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించింది. ఏఐ డేటా సెంటర్లు, సెమీ కండక్టర్, ఈవీ తయారీ రంగాల్లో తెలంగాణలో కొత్త పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలపై కూడా చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు.ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇలావుండగా..సీఎం నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్'బృందం సిస్కో సంస్థ ప్రతినిధులతోనూ భేటీ అయ్యారు.

# కాగ్ ఆడిట్‌కూ అనుమతి లేదు!

హైదరాబాద్



వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ లావాదేవీల విషయంలో మరో ఆసక్తికర విషయం వెలుగు చూసింది. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన లావాదేవీలపై శాఖాపరంగా అంతర్గత ఆడిట్ జరగకపోగా, రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఆడిట్ కూడా జరగలేదని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు బడ్జెట్ కేటాయింపులతో పాటు రాబడుల్లో లోపాలు, ఆయా శాఖలు చేసే ఖర్చులపై ప్రతి ఏటా అధికారికంగా ఆడిట్ చేసే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) దృష్టికి కూడా ఈ లావాదేవీలు వెళ్లలేదని, కాగ్ ఆడిటింగ్‌కు అప్పటి ప్రభుత్వ ముఖ్య అధికారి ఒకరు మోకాలడ్డారని తెలిసింది. ఈ లావాదేవీలపై ఆడిట్ అవసరం లేదంటూ ఆయన ఇచ్చిన మౌఖిక ఆదేశాలతో రెవెన్యూ వర్గాలు కూడా కాగ్ ఆడిటింగ్‌కు సహకరించలేదని సమాచారం. ఈ నేపథ్యంలో గతంలో ఆరేళ్ల పాటు ధరణి పోర్టల్ ద్వారా జరిగిన వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల లావాదేవీలపై కాగ్ ఆడిటింగ్ జరగ లేదని, అలాగే ఆ తర్వాత వచ్చిన భూభారతి లావాదేవీల ఆడిట్ కూడా జరగడం లేదని తెలిసింది.

**రాజ్యాంగ ఉల్లంఘనే..!**

కాగ్ ఆడిట్‌కు అధికారులు సహకరించక పోవడంపై రాష్ట్ర ప్రభుత్వంలోని ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ 'ఇది ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం కిందకు వస్తుంది. రాజ్యాంగ ఉల్లంఘన కూడా. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల సిఫారసు మేరకు చట్టసభలు కూడా జోక్యం చేసుకునే అధికారం ఉంటుంది. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవచ్చు. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన, భూభారతి పోర్టల్ ద్వారా జరుగుతున్న రిజిస్ట్రేషన్ లావాదేవీల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కాబట్టి ఆ రాబడుల్లో ఏవైనా లోపాలుంటే గుర్తించేందుకు ఇప్పటికైనా కాగ్ ఆడిటింగ్ అవసరం.'అని ఆయన వ్యాఖ్యానించారు.

**అడ్డగోలు లావాదేవీలకు అనుమతి!**

ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన సందర్భంలో అప్పటి ప్రభుత్వ పెద్దల మన్ననలు పొందడమే ధ్యేయంగా అధికారులు అడ్డగోలు లావాదేవీలకు అనుమతినిచ్చినట్టు కూడా వెల్లడవుతోంది. ఇటీవల వెలుగులోనికి వచ్చిన చలాన్ల కుంభకోణంపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ విచారణలో ఈ లావాదేవీల లోగుట్టు తెలిసింది. వ్యవసాయ భూములను డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ల కింద రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టారని తేలింది. గుంట భూమిని కూడా డెవలప్‌మెంట్ రిజిస్ట్రేషన్ చేయడం, ఆ తర్వాత దాన్ని నాలా కింద మార్చుకోవడం ద్వారా చదరపు గజాల్లో రిజిస్ట్రేషన్ ఫీజు కట్టకుండా, ఎకరాల్లో లెక్కగట్టి చెల్లించారని, దీంతో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన మొత్తం రాలేదని వెల్లడైంది. అదే సమయంలో రాష్ట్రంలో అనధికార లేఅవుట్లను పరోక్షంగా ప్రోత్సహించినట్టు అయిందని విచారణలో పాలుపంచుకుంటున్న ఓ అధికారి వెల్లడించారు.

**ఒకే సర్వే నంబర్‌లోని భూమి వేలసార్లు రిజిస్ట్రేషన్!**

రాష్ట్రంలోని ఓ సర్వే నంబర్‌కు ఏకంగా 256 బైనంబర్లు సృష్టించారని, ఈ సర్వే నంబర్‌లోని భూమిని వేలసార్లు రిజిస్ట్రేషన్ చేశారని తేలింది. రాష్ట్ర రాజధానికి చుట్టుపక్కల ఉన్న రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డితో పాటు జనగామ, యాదాద్రి జిల్లాల్లో ఇలాంటి లావాదేవీలు అధికంగా తేలాయని సమాచారం. రైతుబంధు వస్తుందని, రైతు బీమా వర్తిస్తుందని బహిరంగంగానే ఫ్లెక్సీలు పెట్టి చేసిన ఇలాంటి లావాదేవీలు లక్ష దాటి ఉంటాయని కూడా ఆ అధికారి అభిప్రాయపడ్డారు.

**ప్రభుత్వానికి బహుమానం పేరిట బురిడీ**

గిఫ్ట్ డీడ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టేందుకు అక్రమార్కులు తమ భూమిని ఏకంగా ప్రభుత్వానికి బహుమానంగా ఇచ్చారని కూడా కమిటీ పరిశీలనలో వెల్లడైనట్టు తెలిసింది. వ్యవసాయ భూమిని ప్రభుత్వానికి గిఫ్ట్ ఇచ్చినట్టు స్లాట్ బుక్ చేసే వారని, తద్వారా ప్రభుత్వానికి కేవలం రూ.1000 మాత్రమే చలానా చెల్లించేవారని, డాక్యుమెంట్‌లో మాత్రం తమ కుటుంబ సభ్యులు పేర్లు పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకునే వారని తేలింది. కొన్ని రిజిస్ట్రేషన్లకు అక్రమార్కులు కేవలం ఒక్క రూపాయి మాత్రమే ఫీజు కింద చెల్లించినట్టుగా వెలుగు చూడటం విస్తుగొలుపుతోంది.

## పీఎంఓ దృష్టికి పర్యావరణ అనుమతులు

-మొదటిపేజీ తరువాయి

సచివాలయంలో నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ(జనరల్) అంజాద్ హుస్సేన్, సీఈలు, ఈఈలతో సమీక్షించారు. నిర్మాణంలోని/కొత్త సాగునీటి ప్రాజెక్టుల పనులను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో వేగిరం చేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే అధికారుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించబోమని హెచ్చరించారు. శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ నిర్మాణ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి పనుల నిర్వహణ, పర్యవేక్షణకు నీటిపారుదల శాఖలో ప్రత్యేక విభాగం (డివిజన్) ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. సొరంగం లోపల రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. తుమ్మిడిహెట్టి బరాజ్ సవివర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తయారీకి అవసరమైన సర్వేలు, పరిశోధనలు వేగంగా జరుగుతున్నాయన్నారు. బరాజ్‌కు సంబంధించిన 73 చ.కి.మీ.ల నిర్మిత ప్రాంతంతోపాటు 85 కి.మీ.ల పొడవైన కాల్వ నిర్మాణానికి సంబంధించిన టోపాలజీ సర్వే పూర్తయిందన్నారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టుల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షించాలని రాహుల్ బొజ్జాను ఆదేశించారు.

నెలలో మేడిగడ్డ రిపేర్‌కు డిజైన్లు

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బరాజ్‌ల పునరు ద్ధరణ పనులకు సంబంధించిన డిజైన్లను నెల రోజుల్లోగా సిద్ధం చేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. పుణేలోని సెంట్రల్ పవర్ అండర్ రీసెర్చ్ స్టేషన్(సీడబ్ల్యూపీఆర్ఎస్) కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బరాజ్‌లను తనిఖీ చేసి నివేదిక సమర్పించిందని మంత్రి తెలిపారు. సీడబ్ల్యూపీఆర్ఎస్ నుంచి వచ్చిన ముగ్గురు సభ్యుల బృందం బుధవారం నుంచి మేడిగడ్డ బరాజ్‌కు తదుపరి పరీక్షలను ప్రారంభించగా, మరో ఇద్దరు సభ్యుల బృందం సమాంతరంగా బోర్‌హోల్ పరీక్షలు జరుపుతోందన్నారు. ఈ నెల 22 నుంచి అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల టెస్టింగ్ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. జలాశయాల్లో పూడిక తొలగింపు కోసం సత్వరంగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆయా ప్రాజెక్టుల ఈఈలకు మంత్రి ఉత్తమ్ ఆదేశించారు.

## రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ దర్యాప్తు

-మొదటిపేజీ తరువాయి

నిర్వాకం వల్ల సింగరేణి నష్టాల్లో కూరుకుపోయిందని, కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తే లాభాల్లో తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఆయన బుధవారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. "సింగరేణి కోల్ బ్లాక్‌కు సంబంధించిన వ్యవహారాలపై సీబీఐ దర్యాప్తు జరపకుండా కేంద్ర మంత్రి ఏం చేస్తున్నారంటూ కొందరు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 51% ఉన్న ఆ సంస్థలో దర్యాప్తు జరపడానికి స్థానిక ప్రభుత్వ అనుమతి ఉండాలి. ఆ విషయం తెలిసీ కొందరు నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. సింగరేణికి గత భారాస ప్రభుత్వం రూ.32 వేల కోట్ల బకాయిలు పెడితే... ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు హయాంలో రూ.47 వేల కోట్లకు చేరుకున్నాయి. దీనివల్ల ఉద్యోగులకు అప్పులు చేసి జీతాలు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. గ్రేడ్-11 బొగ్గు టన్ను ధర కోల్‌ఇండియాలో రూ.1,605 మాత్రమే ఉంటే... సింగరేణిలో రూ.4,088 ఉంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ దోపిడీయే ప్రధాన కారణం. కోల్ ఇండియా బొగ్గు నాణ్యత (86%)తో పోలిస్తే సింగరేణి బొగ్గు నాణ్యత (48%) పడిపోయినా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. దీంతో సింగరేణి బొగ్గు తమకొద్దంటూ ఎన్టీపీసీ, ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు ఉత్తరాలు రాశాయి. ఫలితంగా సంస్థ భవిష్యత్తు అంధకారమయంగా మారే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలోని సింగరేణి భూములను ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు ఆక్రమించుకోవడానికి గత భారాస ప్రభుత్వం అవకాశం ఇవ్వగా... ప్రస్తుత కాంగ్రెస్ సర్కారూ అదే చేస్తోంది. ఈ అంశంపై పాలకమండలి సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు ప్రశ్నించినా ఫలితం లేదు. సింగరేణి యాజమాన్య హక్కులన్నీ రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉండటంతో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు పాలకమండలి తీరుతో విభేదించడం మినహా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. అక్రమాలను పూర్తిగా అరికట్టాలి. అందుకే నా ఆదేశాలతో అత్యవసర పాలకమండలి సమావేశం ఏర్పాటు చేసి... రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి డైరెక్టర్లు, సీఎండీతో కేంద్ర బొగ్గుశాఖ అధికారులు మాట్లాడారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి తిరిగివచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తారు. కేంద్ర మంత్రిగా సంస్థకు అన్నిరకాల సహాయాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా. అయితే అవినీతి, అక్రమాలతో సంస్థ భవిష్యత్తును రోడ్డున పడేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.

**వాటాలపై మంత్రుల మధ్య విభేదాలతోనే దోపిడీ వెలుగులోకి...**

వాటాల విషయంలో రాష్ట్ర మంత్రుల మధ్య తలెత్తిన విభేదాల కారణంగానే సింగరేణిలో జరుగుతున్న దోపిడీ వ్యవహారాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. నైనీ బ్లాక్‌లో బొగ్గు వెలికితీత, రవాణా టెండర్‌లో 'సైట్ విజిట్'కు సంస్థ యాజమాన్యం ధ్రువీకరణ పత్రం జారీ చేయాలన్న నిబంధన చేర్చడం విస్మయకరం. దేశంలో అనేకచోట్ల సైట్ విజిట్ నిబంధన ఉంది. పూర్తి వివరాలు తెలియకుండా టెండర్ వేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయన్న ఉద్దేశంతోనే టెండర్‌లో పాల్గొనే ప్రతిఒక్కరూ సైట్ విజిట్ చేయాలని, అలా చేసినట్లు స్వీయ ధ్రువీకరణపత్రం జతచేస్తే సరిపోతుందని మాత్రమే కేంద్రం చెప్పింది. కానీ, ఆ నిబంధనను పక్కనపెట్టి సైట్ విజిట్ చేసినట్లు యాజమాన్యం ధ్రువీకరణపత్రం ఇవ్వాలన్న నిబంధనను తెరపైకి తెచ్చి అవినీతికి బాటలు వేశారు. మంత్రులు తమకు నచ్చినవారికి మాత్రమే ధ్రువీకరణపత్రం జారీ చేసి, వారికే టెండర్లు దక్కేలా చేయాలని ఎత్తులు వేశారు. మంత్రుల మధ్య గొడవల కారణంగా ఆ వ్యవహారం బయటపడటంతో ఇప్పుడు టెండర్లను రద్దు చేశారు. గతంలోనూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే నైనీ బ్లాక్ తవ్వకాలకు టెండర్లు పూర్తి చేసినా ఏదో కారణంతో చివరి నిమిషంలో ఆపేశారు. ఇకముందు జరిగే టెండర్ల ప్రక్రియ పరిశీలనకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## ఏపీపై ఒత్తిడి తెచ్చేలా కసరత్తు

హైదరాబాద్

పునర్విభజనకు ముందు తెలంగాణలోని ప్రాజెక్టులకు నాటి ప్రభుత్వం ఇచ్చిన నీటి కేటాయింపులకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉండేలా ఒత్తిడి తేవాలని నీటిపారుదల శాఖ కసరత్తు ప్రారంభించింది. పునర్విభజన తర్వాత రాష్ట్రంలో పెరిగిన సామర్థ్యం మేరకు నీటి కేటాయింపుల్ని ట్రైబ్యునల్ నిర్ణయిస్తుందని, పునర్విభజనకు ముందు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన నీటి కేటాయింపులకు మాత్రం ఏపీ అంగీకారం తెలిపేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించినట్లు తెలిసింది. రెండు రాష్ట్రాలకు మధ్య జలవనరులకు సంబంధించిన అంశాలపై కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ మొదటి సమావేశం ఈ నెల 30న జరగనుంది. ఈ సమావేశం.. ఎజెండా ఖరారుకే పరిమితమయ్యే అవకాశం ఉన్నా, పునర్విభజనకు ముందు జీవోలు ఇచ్చి.. చేసిన కేటాయింపుల విషయంలో మొదట ఓ అంగీకారానికి రాగలిగితే పాలమూరు-రంగారెడ్డితో సహా కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవచ్చనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి.

**పునర్విభజనకు ముందు దేనికి ఎన్ని టీఎంసీలంటే...**

ఏపీ పునర్విభజనకు ముందు కల్వకుర్తిని 25 టీఎంసీలు, నెట్టెంపాడు 22 టీఎంసీలు, ఎస్.ఎల్.బి.సి. 30 టీఎంసీలు, కోయిల్‌సాగర్‌ని 3.9 టీఎంసీలతో చేపట్టారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకొనేలా 70 టీఎంసీలతో, కొడంగల్ ఎత్తిపోతలను 7.1 టీఎంసీలతో, డిండి ఎత్తిపోతలను 30 టీఎంసీలతో చేపట్టేందుకు పునర్విభజనకు ముందే అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పునర్విభజనకు ముందు పనులు చేపట్టిన, ఉత్తర్వులిచ్చిన ప్రాజెక్టుల సామర్థ్యం 188 టీఎంసీలు. తర్వాత వీటి సామర్థ్యం 304 టీఎంసీల వరకు పెరిగింది. మొదట 188 టీఎంసీలపై ఆంధ్రప్రదేశ్ సానుకూలత వ్యక్తం చేస్తే, తర్వాత పెరిగిన సామర్థ్యం మేరకు కేటాయింపుల గురించి ట్రైబ్యునల్‌లో తేల్చుకోవచ్చని నీటిపారుదల శాఖ వర్గాలు తెలియజేస్తున్నాయి.

# 91.74కు చేరిన రూపాయి



**ముంబై :** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఇవాళ ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. మార్కెట్‌లో నెలకొన్న పలు ప్రతికూల పరిణామాల మధ్య ఒక్కరోజే 77 పైసల మేర విలువను కోల్పోయింది. నిన్న 90.97 వద్ద ముగిసిన రూపాయి, ఇవాళ ఉదయం 91.05 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది. బంగారం, వెండి దిగుమతులు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఈఎఎలు) దేశీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకోవడం పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది.మరోవైపు అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందన్న వార్తలు వంటి అంతర్జాతీయ అంశాలు కూడా రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. వీటికి తోడు దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల్లో కొనసాగడం రూపాయి విలువను మరింత బలహీనపరిచిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

**3వ రోజు నష్టాల మార్కెట్టే**

అంతర్జాతీయంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి. బుధవారం నాటి ట్రేడింగ్‌లో అమ్మకాల ఒత్తిడి అధికంగా కనిపించింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 270.84 పాయింట్లు క్షీణించి 81,909.63 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 75 పాయింట్లు నష్టపోయి 25,157.5 వద్ద ముగిసింది.మార్కెట్ విశ్లేషకుల ప్రకారం, ఇది వరుసగా నాలుగో బలహీనమైన ముగింపు. నిఫ్టీకి 25,130 కీలక మద్దతు స్థాయి అని, ఒకవేళ ఈ స్థాయిని కోల్పోతే 24,920?24,900 స్థాయిల వరకు పడిపోయే ప్రమాదం ఉందని వారు అంచనా వేస్తున్నారు. అయితే, ఇది ట్రెండ్ రివర్సల్ కాదని, మార్కెట్లలో కన్సాలిడేషన్ మాత్రమేనని అభిప్రాయపడ్డారు.రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ కెమికల్ ఇండెక్స్ 2.12 శాతం, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1.66 శాతం, నిఫ్టీ బ్యాంక్ 1.02 శాతం చొప్పున నష్టపోయాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, బీఈఎల్, యాక్సిస్ బ్యాంక్, ఎల్‌డటీ వంటి హెవీవెయిట్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. మరోవైపు, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, ఇండిగో వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు భారీ పతనం నుంచి కొంత కోలుకున్నాయి.ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా బలహీనపడింది. యూరప్, గ్రీన్‌లాండ్ మధ్య ఉద్రిక్తతలు, అమెరికా టారిఫ్ చర్యలపై ఆందోళనలతో రూపాయి 0.70 శాతం తగ్గి 91.60 వద్ద ట్రేడ్ అయింది. బంగారం ధరలు పెరగడం కూడా రూపాయిపై అదనపు భారం మోపింది. సమీప భవిష్యత్తులో రూపాయి 90.90 నుంచి 92 మధ్య కదలాడవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# కర్ణాటకపై కాషాయ పార్టీ గురి



మహారాష్ట్ర పురపాలక ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన కాషాయ పార్టీ ఇప్పుడు కర్ణాటకపై గురి పెట్టింది. దేశ వాణిజ్య రాజధాని ముంబై మహానగరంలో 28 ఏళ్ల శివసేన ఆధిపత్యానికి ముగింపు పలికిన కమలం పార్టీ బెంగళూరులో నూ పాగా వేయాలని ప్లాన్ చేస్తోంది. మరో నాలుగైదు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికలకు కసరత్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా ముగ్గురు కీలక నేతలకు బెంగళూరు ఎన్నికల బాధ్యతలు అప్పగించింది. బీజేపీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్‌ను గ్రేటర్ బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జిగా నియమించింది. రాజస్థాన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు సతీశ్ పూనియా, మహారాష్ట్ర ఎమ్మెల్యే సంజయ్ ఉపాధ్యాయ్‌లను సహ-ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగిస్తూ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన అధికార ప్రకటనను జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ ప్రధాన కార్యాలయం ఇంచార్జి అర్జున్ సింగ్ మంగళవారం విడుదల చేశారు.

**అసెంబ్లీ సమరం లాంటిదే..**

గ్రేటర్ బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జిగా తనను నియమించినందుకు నితిన్ నబీన్‌కు 'ఎక్స్'లో రాంమాధవ్ ధన్యవాదాలు తెలిపారు. మే నెలలో జరగనున్న బృహద్ బెంగళూరు మహానగర్ పాలికె (బీబీఎంపీ) ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించేందుకు అన్నివిధాల ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. 90 లక్షల ఓటర్లు, 369 వార్డులు ఉన్న బీబీఎంపీ ఎన్నికలు.. అసెంబ్లీ సమరం కంటే తక్కువేమీ కాదన్నారు. కర్ణాటక బీజేపీ నాయకులు, స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, బెంగళూరు నగర నేతలు, కార్యకర్తలతో సమావేశం కోసం ఎదురుచూస్తున్నట్టు వెల్లడించారు.

**ఎన్నికలకు సిద్ధం: సీఎం**

బెంగళూరు కార్పొరేషన్‌తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇంతకుముందే ప్రకటించారు. జూన్ 30లోపు బీబీఎంపీ ఎన్నికలు జరపాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆయనీ ప్రకటన చేశారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం, బెంగళూరు నగరాభివృద్ధి మంత్రి డీకే శివకుమార్ (ఞఖ ౧ాష్ట్రఐఝుఎబఝుతీ) తెలిపారు. బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల్లో తమదే విజయమని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ-జేడీఎస్ పొత్తు గురించి తమకు బెంగలేదని సిద్ధరామయ్య, శివకుమార్ అన్నారు.

# ఉదయ్ నిధి వ్యాఖ్యలు తప్పే...



**చెన్నై :** మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ జనవరి 20, 2023న సనాతన ధర్మంపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యల విషయంలో అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ వివాదానికి సంబంధించి బీజేపీ నాయకుడు అమిత్ మాలవీయపై నమోదైన ఎఫ్‌ఐఆర్ (ఈఎఫ్‌)ను కొట్టివేస్తూ కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగం కిందికే వస్తాయని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన బీజేపీ నేత అమిత్ మాలవీయపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కోర్టు కొట్టివేసింది. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి 80 శాతం జనాభా అనుసరించే ధర్మాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, ఉదయనిధి వాడిన నిర్మూలన అనే పదం ఒక జాతి లేదా సమూహాన్ని అంతం చేయాలనే నరమేధం వంటి అర్థాన్ని స్ఫురిస్తుందని జస్టిస్ ఎస్. శ్రీమతి తన తీర్పులో పేర్కొన్నారు.ఉదయనిధి స్టాలిన్ ప్రసంగాన్ని లోతుగా విశ్లేషించిన న్యాయస్థానం, అంతం చేయడం లేదా నిర్మూలించడం అనే పదాలు ప్రస్తుతం ఉనికిలో ఉన్న ఒక వ్యవస్థను పూర్తిగా లేకుండా చేయడాన్ని సూచిస్తాయని అభిప్రాయపడింది. సనాతన ధర్మం అనేది ఒక మతం అయితే, దాని నిర్మూలన పిలుపు మత విధ్వంసం అవుతుందని, అది సంస్కృతిని నాశనం చేయడమే అని కోర్టు వ్యాఖ్యానించింది. ఉదయనిధి ప్రసంగం వల్ల బాధితుడైన ఏ సనాతనీ అయినా దానిని ప్రశ్నించే హక్కు కలిగి ఉంటారని, అమిత్ మాలవీయ చేసిన పోస్ట్ కేవలం ఒక ప్రతిస్పందన మాత్రమేనని కోర్టు సమర్థించింది.భారతీయ సంస్కృతిలో సనాతన ధర్మం ప్రాముఖ్యతను వివరిస్తూ, మహాత్మా గాంధీ వంటి మహనీయులు కూడా తనను తాను సనాతని హిందువు గా పదేపదే ప్రకటించుకున్నారని కోర్టు గుర్తు చేసింది. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో పోల్చడం ద్వారా ఒక వర్గం ప్రజల పట్ల విద్వేషాన్ని రగిల్చే ప్రయత్నం జరిగిందని కోర్టు తప్పుపట్టింది. హిందూ ధర్మంపై గత వంద ఏళ్లుగా ద్రావిడ పార్టీలు నిరంతరం దాడులు చేస్తున్నాయని, విద్వేష ప్రసంగాలు ప్రారంభించిన వారిని వదిలేసి, వాటిని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని న్యాయమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో అమిత్ మాలవీయపై విచారణను కొనసాగించడం వల్ల ఆయనకు కోలుకోలేని నష్టం వాటిల్లుతుందని, ఇది కేవలం రాజకీయ ప్రేరేపితమైన కేసు అని హైకోర్టు తేల్చి చెప్పింది. మంత్రి ప్రసంగంలోని అంతరార్థాన్ని ప్రశ్నించడం నేరం కాదని, వాస్తవానికి ఆ ప్రసంగమే సెక్షన్ 153ం వంటి నిబంధనల కిందకు వస్తుందని పేర్కొంది.

## మీడియా ముందు పోలీసులేం మాట్లాడాలో నిర్ణయించండి

న్యూఢిల్లీ

విచారణలో ఉన్న కేసుల వివరాలను ప్రజలు, మీడియా సమక్షంలో పోలీసులు ఏ మేరకు ప్రస్తావించాలో, ఏ అంశాలను మాత్రమే వెల్లడించాలో తెలిపే నియమావళిని రూపొందించాలని రాష్ట్రాలను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత మూడు నెలల్లోపు ఈ మేరకు నిబంధనావళిని తయారుచేయాలని జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం సూచించింది. ఈ మేరకు జనవరి 15వ తేదీన ఇచ్చిన ఉత్తర్వులోని వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న, విచారణ దశలో ఉన్న కేసులపై మీడియా ఎదుట పోలీసులు కీలక విషయాలతోపాటు అనవసర విషయాలనూ ప్రస్తావిస్తున్నారని, ఈ ధోరణికి అడ్డుకట్టవేయాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలకు కోర్టు సూచనలుచేసింది. "కోర్టుకు సహాయకుడు(అమికస్ క్యూరీ)గా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ కేంద్ర ప్రభుత్వం, విదేశాలు అవలంబిస్తున్న విధానాలకు అనుగుణంగా 'పోలీస్ మాన్యువల్ ఫర్ మీడియా బ్రీఫింగ్'ను తయారుచేశారు. దీనిని మీరు ఒకసారి పరిశీలించండి. బాగుంటే దీనిని మీరూ అనుసరించండి. లేదంటే కొత్తగా మరోటి తయారుచేసుకోండి. కొత్త మాన్యువల్‌ను ఆ తర్వాత రెండు వారాల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయండి"అని కోర్టు ఆదేశించింది. శంకరనారాయణన్ తయారుచేసిన ఈ 60 పేజీల మాన్యువల్‌లో నాలుగు భాగాలున్నాయి. దర్యాప్తుకు ఎలాంటి భంగం కల్గించకుండా, నష్టం వాటిల్లకుండా, కీలక అంశాలు బయటకు పొక్కకుండా, క్లుప్తంగా విషయాలను మీడియాకు పోలీసులు చెప్పొచ్చని మాన్యువల్ పేర్కొంది.

## రాజ్యసభకు నితిన్ నబీన్?

న్యూఢిల్లీ



బీజేపీ నూతన అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్ మరికొద్ది నెలల్లో రాజ్యసభ సభ్యత్వం తీసుకోబోతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. ప్రస్తుతం బిహార్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నబీన్‌ను ఏప్రిల్‌లోనే రాజ్యసభకు ఎంపిక చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన సొంత రాష్ట్రమైన బిహార్ నుంచే ఆయన ఎంపిక ఉండవచ్చని తెలుస్తోంది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నితిన్ నబీన్ ఇన్నాళ్లూ బిహార్‌లో రోడ్డు రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన్ను కార్య నిర్వాహక అధ్యక్షుడిగా ప్రకటించిన వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేసినప్పటికీ బంకిపూర్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన ముందున్న 5 రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడాది జరిగే అత్యంత కీలకమైన ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతూ, అసెంబ్లీకి హాజరవ్వడం అంత సులభమేమీ కాదు. అటు ఎమ్మెల్యేగా, ఇటు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ద్వంద్వ పాత్రలు పోషించడం కష్టమని భావిస్తున్నారు. ఆయనను రాజ్యసభకు పంపడం ఖాయమని పార్టీ వర్గాలంటున్నాయి. గతంలో ఇదే మాదిరిగా మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డాను రాజ్యసభకు పంపిన ఉదంతాన్ని గుర్తు చేస్తున్నాయి. వచ్చే ఏప్రిల్‌లో బిహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఖాళీ అవుతున్న స్థానాల్లో రెండింటిని బీజేపీ తీసుకొని, మిగతా మూడింటిని కూటమి పార్టీలకు ఇస్తుందనే ప్రచారం జరుగుతోంది. తమ రెండింటిలో ఒక స్థానం నుంచి నబీన్‌ను రాజ్యసభకు పంపుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరో స్థానం నుంచి భోజ్‌పురి నటుడు పవన్ సింగ్‌కు అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఏఐ అద్దాలతో రంగంలోకి పోలీసులు

న్యూఢిల్లీ



గణతంత్ర వేడుకల సందర్భంగా ఈసారి ఢిల్లీ పోలీసులు తొలిసారిగా కృత్రిమ మేధతో పనిచేసే కళ్లద్దాలు ధరించనున్నారు! ఇంటిగ్రేటెడ్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్‌ఆర్ఎస్)తో పనిచేసే ఈ ఏఐ స్మార్ట్ కళ్లద్దాలను నేరాల డేటాబేస్‌తో అనుసంధానిస్తారు. దాంతో వేడుకకు హాజరైన వాళ్లలో గత నేరగాళ్ల ముఖాలను గుర్తించి వెంటనే బలగాలను హెచ్చరిస్తాయి!

తద్వారా పాత నేరస్తులు, నిందితులు, అనుమానిత వ్యక్తులను తక్షణం అదుపులోకి తీసుకునే వీలుంటుంది. కార్యక్రమాలకు హాజరైన గుమిగూడిన జనంలోని వారిలో ఎవరి ముఖమైనా నేరచరితుల డేటాతో సరిపోలితే స్మార్ట్‌గ్లాస్ వెంటనే అప్రమత్తం చేస్తుంది. దాంతో జనం గందరగోళానికి గురికాకుండా కేవలం అనుమానితున్ని మాత్రమే జాగ్రత్తగా అదుపులోకి తీసుకోవచ్చని న్యూఢిల్లీ అదనపు పోలీస్ కమిషనర్ దేవేశ్ కుమార్ మాహ్లా వివరించారు.

**ఎరుపొస్తే పట్టివేత**

" ఏఐ స్మార్ట్‌గ్లాస్ ఆయా పోలీస్ ఉపయోగించే స్మార్ట్‌ఫోన్‌కు వెంటనే సందేశం పంపుతుంది. ఆ సందేశంలో గ్రీన్ బాక్స్ వస్తే ఆ వ్యక్తికి ఎలాంటి నేరచరిత్ర లేదు అని అర్థం. ఒకవేళ ఎరుపు రంగు వస్తే అతనికి గత నేరాలతో సంబంధం ఉందని అర్థం. వెంటనే అతని గుర్తింపు కార్డ్‌లను పరిశీలించి అదుపులోకి తీసుకోవాలా వద్దా? అతడిపై గతంలో ఉన్న నేరాభియోగాలు తీవ్రమైనావా కావా? వెంటనే అదుపులోకి తీసుకోవడం అవసరమా కాదా? అనేవి పోలీసులు నిర్ణయించి తగు రీతిలో స్పందిస్తారు" అని ఏసీపీ దేవేశ్ వెల్లడించారు. "వ్యక్తుల చరిత్రను తక్షణం గుర్తించడం అనే ఈ ప్రక్రియ కారణంగా గతంలో మాదిరి ఒక్కో వ్యక్తిని మాన్యువల్‌గా తనిఖీచేయాల్సిన శ్రమ తగ్గుతుంది. దీనికితోడు విస్తృతంగా ఏర్పాటుచేసిన సీసీటీవీలు, డ్రోన్‌లతో పర్యవేక్షణ, ఏఐ ఆధారిత విశ్లేషణ విధానాలతో ఈ కార్యక్రమంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలనూ వేగంగా గుర్తించవచ్చు" అని ఆయన వెల్లడించారు.

**20 ఏళ్ల పాత ఫొటో అయినాసరే..**

" మా దగ్గర ఉన్న డేటాబేస్‌లో పాత నేరగాళ్లకు చెందిన 20 ఏళ్లక్రితంనాటి ఫొటో ఉన్నాసరే సంబంధిత నేరస్తుడు ఇవాళ కన్పించినా ఏఐ స్మార్ట్‌గా-ల్స్ అనేది సరిపోల్చుకోగలదు. అంతటి సామర్థ్యం ఇంటిగ్రేటెడ్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌కు ఉంది. స్మార్ట్ గ్లాసెస్ చూపు నుంచి నేరస్తులు తప్పించుకోలేరు. ఈ అద్దాలకు థర్మల్ ఇమేజింగ్ సామర్థ్యమూ ఉంది. ఇనుము, ఉక్కు లోహాలు సహా పదునైన వస్తువులు, నిషేధిత ఆయుధాలతో సంచరించే వ్యక్తులనూ ఇవి గుర్తించగలవు. సబ్‌ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులకు ఈ కళ్లద్దాలను ఇస్తున్నాం. పోలీసు వాహనాల ముందుభాగంలోనూ వీటిని అమర్చుతాం. గణతంత్ర వేడుకల్లో వీటిని ఢిల్లీలో ఉపయోగించడం ఇదే తొలిసారి" అని అధికారి చెప్పారు. అయితే ఎన్నింటిని కొనుగోలు చేశారో, వాటి ధర తదితర వివరాలను ఆయన వెల్లడించలేదు. "ఈసారి గణతంత్ర దినోత్సవ కవాతు మార్గంతోపాటు సున్నితమైన ప్రదేశాల్లో మొత్తంగా 10,000 మంది పోలీసులను న్యూఢిల్లీ జిల్లా నుంచి రప్పిస్తున్నారు. వేడుకలకు వచ్చే ప్రతి వాహనం మూడంచెల భద్రతావలయాన్ని దాటుకుని రావాల్సి ఉంటుంది" అని ఆయన చెప్పారు.



# హెబ్బా పటేల్ రొమాంటిక్ థ్రిల్లర్.. ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్

హెబ్బా పటేల్, అనిరుధ్ శ్రీవాత్సవ్ జంటగా నటించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మారియో. ఈ చిత్రాన్ని కల్యాణ్ జీ గోగన దర్శకత్వంలో తెరకెక్కించారు. సిల్వర్ స్క్రీన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మించిన ఈ చిత్రం.. గతేడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. కాగా.. నాటకం, తీస్ మార్ ఖాన్ లాంటి డిఫరెంట్ చిత్రాలతో దర్శకుడిగా కళ్యాణ్ జీ ఆడియన్స్‌ను మెప్పించారు. తాజాగా ఈ మూవీ ఓటీటీకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నెల 23 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ఓటీటీ సంస్థ అఫీషియల్‌గా ప్రకటించింది. ఈ మేరకు హెబ్బా పటేల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది. కాగా.. ఈ చిత్రానికి సాయి కార్తీక్, రాకేందు మౌళి సంగీతమందించారు.




# తృప్తి దిమ్రితో షాహిద్ రొమాన్స్.. 'ఓ రోమియో' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ వెండితెరపై మరో క్రేజీ కాంబినేషన్ సందడి చేయబోతోంది. స్టార్ హీరో షాహిద్ కపూర్, సెన్సేషనల్ బ్యూటీ తృప్తి దిమ్రి జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ రొమాంటిక్ డ్రామా 'ఓ రోమియో'. ఈ చిత్రం వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గతంలో 'కమినే', 'హైదర్', 'రంగూన్' వంటి క్లాసిక్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ విశాల్ భరద్వాజ్ నాలుగోసారి షాహిద్ కపూర్‌తో జతకడుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాద్వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముంబై అండర్ వరల్డ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పవర్‌ఫుల్ క్రైమ్ అండ్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన 'వైల్డ్' లుక్‌లో కనిపిస్తూ షాక్ ఇచ్చారు. ఒళ్లంతా టాటూలు, రక్తపు మరకలతో ఉన్న ఆయన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో తృప్తి దిమ్రితో పాటు నానా పటేకర్, అవినాష్ తివారీ, విక్రాంత్ మస్సే, దిశా పటానీ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనుండటం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# ఎట్టకేలకి బాయ్‌ఫ్రెండ్ గురించి ఓపెన్‌గా చెప్పిన చిట్టి..

తెలుగు సినిమా రంగంలో గ్లామర్‌కు మాత్రమే పరిమితం కాకుండా, నటన, డ్యాన్స్, మ్యూజిక్ వంటి విభిన్న అంశాల్లో తన ప్రత్యేకతను చూపిస్తున్న హీరోయిన్లలో ఫరియా అబ్దుల్లా ఒకరు. అందంతో పాటు అభినయంతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, మల్టీ టాలెంటెడ్ ఆర్టిస్ట్‌గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా, తనలోని ప్రతిభను విస్తరించుకుంటూ ముందుకు సాగుతున్న ఫరియా, తాజాగా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుని వార్తల్లో నిలిచారు. 2021లో విడుదలైన జాతిరత్నాలు చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఫరియా. ఆ సినిమాలో 'చిట్టి' పాత్రతో ఒక్కసారిగా ఫేమ్ అందుకున్న ఫరియా, ఆ తర్వాత తన ప్రతిభకు తగ్గ పాత్రలను ఎంచుకుంటూ కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, బంగ్రారాజు, రావణాసుర, ఆ ఒక్కటి అడక్కు, కల్కి, మత్తు వదలరా 2, గుర్రం పాపిరెడ్డి, అనగనగా ఒకరోజు వంటి చిత్రాల్లో నటించి, నటిగానే కాకుండా తన వర్సటాలిటీని నిరూపించుకున్నారు. ముఖ్యంగా మత్తు వదలరా 2, గుర్రం పాపిరెడ్డి సినిమాల్లో ఆమె చేసిన ర్యాప్ పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డ్యాన్స్, మ్యూజిక్, ర్యాప్‌లోనూ ఫరియా చూపుతున్న ఆసక్తి ఆమెను మిగతా హీరోయిన్లకు భిన్నంగా నిలబెడుతోంది. ఇటీవల ఓ సినిమా ప్రమోషన్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా అబ్దుల్లా, తన లవ్ లైఫ్ గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడారు. ప్రస్తుతం తాను ప్రేమలో ఉన్నానని వెల్లడించిన ఆమె, ఆ రిలేషన్‌షిప్ తన పర్సనల్ లైఫ్‌తో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ను కూడా బ్యాలెన్స్ చేయడంలో ఎంతో సహాయపడుతోందని చెప్పారు. తన జీవితంలో ఈ దశకు ప్రేమే ప్రధాన ప్రాధాన్యతగా ఉందని ఫరియా పేర్కొన్నారు. ఇంకా తన ప్రియుడి గురించి మాట్లాడుతూ, అతడు ముస్లిం కాదని, హిందూ యువకుడని స్పష్టం చేశారు. అతడు తన బాల్య స్నేహితుడు కాదని, సినిమా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తేనని తెలిపారు. తాను ప్రేమిస్తున్న వ్యక్తి ఒక యంగ్ కొరియోగ్రాఫర్ అని, ఇద్దరూ కలిసి వర్క్ చేస్తూ ఒక టీమ్‌లా ముందుకు సాగుతున్నామని చెప్పారు. తన మ్యూజిక్, డ్యాన్స్, ర్యాప్‌లో వచ్చిన అభివృద్ధికి అతడిచ్చే ప్రోత్సాహమే కారణమని ఫరియా స్పష్టంగా చెప్పడం గమనార్హం.





# మహేశ్‌రాజమౌళి 'వారణాసి'పై క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్..

టాలీవుడ్‌లో స్పెషల్ క్రేజ్ ఉన్న కాంబినేషన్ ఏదైనా ఉందంటే అది సూపర్‌స్టార్ మహేశ్ బాబు దర్శకధీరుడు రాజమౌళి జంట అనే చెప్పాలి. ఈ ఇద్దరి కలయికలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'పై ఇప్పటికే దేశవ్యాప్తంగా అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, విడుదల సంవత్సరాన్ని కూడా మేకర్స్ వెల్లడించారు. అయితే రాజమౌళి సినిమాలు అనుకున్న షెడ్యూల్‌కు కచ్చితంగా పూర్తవుతాయా అనే సందేహం ప్రేక్షకుల్లో కొత్తది కాదు. గత చిత్రాల అనుభవం నేపథ్యంలో, 'వారణాసి' నిజంగా 2027లో విడుదల అవుతుందా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో గట్టిగానే వినిపించాయి. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం మరోసారి స్పందించి, సినిమా 2027లోనే ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టత ఇచ్చింది. ఈ ప్రకటనతో కొంతమంది అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, మరికొందరు మాత్రం ఇంకా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉగాది లేదా శ్రీరామనవమి లాంటి పండుగ సీజన్‌లో సినిమా విడుదలయ్యే అవకాశముందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. అయితే, ఇంకా ఏడాది మాత్రమే మిగిలి ఉండటంతో అంత భారీ ప్రాజెక్ట్‌ను ఆలోపు పూర్తి చేయగలరా అనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇది మహేశ్ కెరీర్‌లోనే కాకుండా, ప్రియాంకకు కూడా ఒక ప్రత్యేకమైన ఇండియన్ ప్రాజెక్ట్‌గా మారనుంది. విలన్ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనుండటం మరో హైలైట్. అంతేకాదు, సినిమాలో ఒక కీలక ఘట్టంలో మహేశ్ బాబు రాముడి పాత్రలో కనిపిస్తారని రాజమౌళి ఇప్పటికే వెల్లడించడంతో ఈ అంశంపై కూడా భారీ ఆసక్తి నెలకొంది. 'వారణాసి'ని టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో, భారతీయ పురాణాలు, ఆధునిక సైన్స్‌ను మేళవిస్తూ రూపొందిస్తున్నారని సమాచారం. భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ టీమ్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే అభిమానులు "రిలీజ్ ఆలస్యమైనా పర్వాలేదు, కానీ ఇది లైఫ్‌టైమ్ ఎక్స్‌పీరియన్స్ మూవీ కావాలి" అంటూ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మేకర్స్ 2027 డేట్‌కు కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేసినప్పటికీ, ఈ సినిమా చుట్టూ ఉన్న క్యూరియాసిటీ మాత్రం రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. 'వారణాసి' ఎప్పుడు వచ్చినా, అది భారతీయ సినిమాకు మరో మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా ఉంది.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareкhadaily@gmail.com